www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 178 | గురువారం | 24, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

# పాక్‌పై జలఖడ్గం..

## పాక్ పౌరులకు భారత్‌లోకి నో ఎంట్రీ - సార్క్ వీసాలన్నీ రద్దు

- 48గంటల్లోగా పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలని ఆదేశం
- వాఘా సరిహద్దు చెక్‌పోస్టు మూసివేత
- దౌత్యకార్యాలయ సిబ్బంది 55 నుంచి 30కి కుదింపు
- పహల్‌గామ్ ఉగ్రదాడి పాక్ పన్నాగమేనని భారత విదేశాంగశాఖ ప్రకటన
- ఉగ్రదాడి అనంతరం హుటాహుటిన ఢిల్లీకి చేరిన ప్రధాని
- విమానాశ్రయంలోనే ఉన్నతాధికారులతో సమీక్ష సాయంత్రం
- ప్రధాని మోడీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ
- ఉగ్రవాదులకు అండగా నిలిచిన దాయాదిపై పాంచజన్యం పూరించిన ఎన్‌డిఎ ప్రభుత్వం
- ఐదు కీలక నిర్ణయాలతో పాకిస్థాన్‌కు షాక్
- పహల్‌గామ్ రక్తపుటేరుల్లో కన్నీటి జలధారలు
- కొత్త జంటల్లో అంతులేని విషాదం నింపిన ఘటన
- పర్యాటకులను రక్షించబోయి బలైన హార్స్ రైడర్
- పహల్‌గామ్ చేరుకున్న ఎన్‌ఐఎ బృందం
- ఉగ్రవాదుల దాడితో కశ్మీర్‌ను వీడుతున్న పర్యాటకులు
- భారత్‌కు అండగా నిలిచిన ప్రపంచ దేశాలు



**జమ్మూ కశ్మీర్, (వార్త వేదిక సూర్య):** జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో మంగళవారం 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చడమే కాకుండా ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారు లేదా, ఆ దేశంతో సంబంధాలున్న స్థానిక ఉగ్రవాదులుగా నిర్ధారణ అయిన నేపథ్యంలో భారత్ ఈ దాడిని తీవ్రంగా పరిగణించింది. సౌదీ అరేబియా పర్యటనను అర్ధంతరంగా కుదించుకుని బుధవారం ఉదయం భారత్ తిరిగివచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఉదయంనుంచి కశ్మీర్‌లో పరిస్థితిపైన ఎడతెరిపి లేకుండా కేంద్రమంత్రులు, ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సాయంత్రం ప్రధాని మోడీ అధ్యక్షతన అత్యవసరంగా సమావేశమైన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ 5 సంచలన నిర్ణయాలు తీసుకొంది.

సార్క్ ఒడంబడికలో భాగంగా సభ్యదేశమైన పాకిస్థాన్ పౌరులకు జారీచేసిన వీసాలన్నిటినీ రద్దు చేస్తున్నట్లు, ఈ వీసాలున్న పాకిస్థాన్ పౌరులు 48గంటల్లోగా భారత్‌ను వదిలి వెళ్లాలని, ఆ దేశ పౌరులను దేశంలోకి అనుమతించేది లేదని విదేశాంగ శాఖ ప్రకటించింది.

కాగా ఇప్పటికే సరిహద్దు దాటిన పాక్ పౌరులు మే 1లోగా తిరిగి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటారీ వాఘా వద్ద ఇరుదేశాల సరిహద్దుల్లో ఉన్న ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టును సైతం తక్షణం మూసి వేయాలని నిర్ణయించింది.

మిగతా 2లో..

### ఉగ్రవాదులను
## ఊరికే వదలం

- తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఘాటుగా హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనకు బదులు తీర్చుకుంటామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం

మిగతా 2లో..





### కాశ్మీర్ నరమేధంపై
## సుప్రీం ఆగ్రహం

- ఉగ్రవాదుల పిరికి చర్యగా పేర్కొన్న ధర్మాసనం
- మృతుల కుటుంబాలకు ఘనంగా నివాళి

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** పహల్గాం ఉగ్రదాడిని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది. పర్యాటకులపై జరిగిన దాడిని 'ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొంది. దాడిలో క్రూరంగా, అకాలంగా హత్యకు గురైన వారికి కోర్టు నివాళులర్పించింది. కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించింది. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ బుధవారం ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. బాధితులకు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలిపేందుకు కోర్టు కాంప్లెక్స్‌లో జడ్జీలు, న్యాయవాదులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ బుద్ధిహీనమైన

మిగతా 2లో..



### ఉగ్రమూకలు సైనికుల
## దుస్తుల్లో వచ్చి కాల్పులు

- సైన్యాన్ని చూసి వణికిపోయిన బాధితులు
- పోల్చుకోలేక వదిలిపెట్టమని ప్రాధేయపడిన ఇల్లాలు
- బాధితులకు అండగా ఉంటామన్న హోంమంత్రి

**శ్రీనగర్,ఏప్రిల్23(వార్త వేదిక సూర్య):** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం సమీప బైసరన్ లోయలో సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడులు చేయడంతో 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రూరమైన దాడిలో బయటపడిన బాధితులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఉగ్రదాడి సమాచారం అందుకున్న సైనికులు ఘటనా స్థలానికి వెళ్లి.. వారిని రక్షించడానికి ప్రయత్నిస్తుండగా అక్కడ ఉన్న పర్యటకులు.. వారు కూడా ఉగ్రవాదులే అనుకొని భయంతో వణికి పోయారు. సైనికుల దుస్తుల్లో

మిగతా 2లో..



### అందరి ఆమోదంతోనే
## భూభారతి

- భూముల సమస్యలకు చెక్ పెట్టేలా మార్పులు
- భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి

**సూర్యాపేట,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. జిల్లాలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం

మిగతా 2లో..



### పార్టీ పదవుల్లో
## సీనియర్లకే పెద్దపీట

- పిసిసి అబర్వర్ల సమావేశంలో మీనాక్షి వెల్లడి
- సమావేశానికి రానివారి పేర్లు తొలగింపు

**హైదరాబాద్,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారంగాంధీభవన్‌లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు-పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జర్వర్లకు మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే

మిగతా 2లో..



### ప్రశాంతంగా ముగిసిన
## ఎమ్మెల్సీ ఎన్నిక

- ఓటు హక్కు వినియోగించుకున్న 66 మంది కార్పొరేటర్లు
- 25న కౌంటింగ్‌కు ఏర్పాట్లు

**హైదరాబాద్,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. 66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభ మవగా.. సాయంత్రం 4 గంటలకు ముగిసింది.జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో

మిగతా 2లో..



## జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

- బాధితులకు అండగా గులాబీ జెండా
- రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కెటిఆర్
- కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి

**వరంగల్,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళు లర్పించారు. అనంతరం

మిగతా 2లో..

### పేదోడికి సన్నబియ్యం బువ్వ
## అందించాలన్న ఆలోచన

- ప్రతి ఒక్కరూ ఇందుకు అర్హులు కావాలన్న లక్ష్యం
- లబ్దిదారుడి ఇంట భోజనం చేసిన మంత్రి పొన్నం



**హుస్నాబాద్,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** పేదోళ్లు కూడా సన్నం బువ్వ తినాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడలో సన్న బియ్యం లబ్ధిదారు తలారి చంద్రయ్య ఇంట్లో మంత్రి పొన్నం, లెక్టర్ మనుచౌదరి, ఇతర అధికారులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సన్న బియ్యం కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయమని, దేశంలో మన రాష్ట్రంలో మాత్రమే ఈ కార్యక్రమం జరుగుతుంద న్నారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకొని మిగతా రాష్ట్రాల్లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేసేలా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ఉగ్రవాదులను ఊరికే వదలం

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుద ముట్టించాలనేది భారత్ విధానమని.. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటు-ంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని..కుట్ర పన్నిన వారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామని అన్నారు. పహల్గాం ఘటనకు సంబంధించిన విషయాలు, శ్రీనగర్‌లో భద్రతా చర్యలు వంటి వాటి గురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలోనూ ఆయన పాల్గొననున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టు-ముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపుచర్యలు చేపట్టాయి.

# పాక్‌పై జలఖడ్గం..

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతును నిలిపివేసే దాకా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపి వేయాలని కూడా సమావేశం నిర్ణయించింది. 1960లో ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం సింధు నదితో పాటుగా దాని ఉపనదుల ద్వారా పాక్‌లోని లక్షలాది ఎకరాలకు సాగు నీటితో పాటు పలు ప్రాంతాలకు తాగు నీరు లభిస్తుంది. మన దేశంలోని పాక్ దౌత్య కార్యాలయంలో ఉన్న రక్షణ లేదా, మిలిటరీ సలహాదారులను వెనక్కి పంపించి వేయాలని నిర్ణయించింది. అలాగే పాక్‌లోని మన దౌత్యకార్యాలయంలో ఉన్న ఈ సలహాదారులను కూడా వెనక్కి పిలిపిస్తారు. మే 1నుంచి మొత్తంమీద ఇరు దేశాల హైకమిషన్ కార్యాలయాల్లో సిబ్బందిని ఇప్పుడున్న 55నుంచి 30 కి కుదించాలని నిర్ణయించారు.క్యాబినెట్ కమిటీలో చర్చించిన వివరాలను విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ విలేఖరులకు వెల్లడించారు.

పహల్‌గామ్ ఉగ్రదాడిలో పాక్ హస్తం ఉందని ఆయన స్పష్టం చేశారు. క్యాబినెట్ కమిటీ మొత్తం భద్రతా పరిస్థితిని సమీక్షించిందన్నింత అప్రమత్తంగా ఉండాలని భద్రతా దళాలను ఆదేశించిందని ఆయన తెలిపారు.పహల్‌గామ్ దాడికి పాల్పడిన వారిని చట్ట ముందు నిలబెట్టి తీరుతామని, వారిని దాడికి ప్రోత్సహించిన బాధ్యులుగా నిలబెట్టి తీరుతామని సమావేశం తీర్మానించినట్లు మిస్రీ తెలిపారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, ఎస్ జైశంకర్, నిర్మలా సీతారామన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కాశ్మీర్ నరమేథంపై సుప్రీం ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

హింసాత్మక చర్య అందరి మనస్సాక్షిని కదలించింది. ఉగ్రవాదపు క్రూరత్వం, అమానవీయతకు గుర్తుగా మిగిలిందని తీర్మానంలో పేర్కొంది. 'మృతిచెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటు-న్నాం. బాధితులు, కుటుంబాలకు దేశం అండగా నిలుస్తుంది. భారతదేశానికి మకుటాయ మానంగా నిలిచే కాశ్మీర్‌లోని సహజ సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్న పర్యాటకులపై జరిగిన ఈ దాడి నిస్సందేహంగా మానవత్వ విలువలకు, జీవిత పవిత్రతకు అవమానకరం. దాడిని కోర్టు తీవ్రంగా ఖండిస్తుందని తీర్మానంలో పేర్కొంది. ఉగ్రదాడులకు గురయ్యే కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలను సందర్శించే పర్యాటకుల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని, జమ్మూకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాన్నిఆదేశించాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టులో పిల్‌ను దాఖలు చేశారు.

### ప్రశాంతంగా ముగిసిన

# ఎమ్మెల్సీ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య 112 మంది ఉన్నారు. వీరిలో 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు-వేసేందుకు భవన నిర్వహణ విభాగం గదిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు-చేయగా.. 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో ఓటు- వేసేందుకు ఏర్పాట్లు- చేశారు. ఈ నెల 25న జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగనుంది. గత 22 ఏళ్లుగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతూ వస్తోంది. అయితే 22ఏళ్ల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం పార్టీలు పోటీ- చేస్తున్నారు. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగారు. ఎన్నిక నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 200 మీటర్ల నుంచే రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. జీహెచ్‌ఎంసీ కార్యాలయం చుట్టూ బారికేడ్లను ఏర్పాట్లు-చేశారు. దాదాపు 500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు- చేశారు. దాదాపు 22 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఎన్నికకు కోసం ఎన్నికల అధికారులు కూడా కట్టు-దిట్టమైన ఏర్పాట్లు-చేశారు. ఈరోజు జీహెచ్‌ఎంసీ కార్యాలయానికి సెలవు ప్రకటించారు. ఈనెల 25న ఉదయం 10 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభంకానుంది.

### ఎన్నికల కేసు కొట్టివేతకు

# రేవంత్ పిటిషన్

**హైదరాబాద్,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భాజపా నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. భాజపాకు పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ఉగ్రమూకలు సైనికుల దుస్తుల్లో వచ్చి కాల్పులు

(మొదటి పేజీ తరువాయి)

రావడం వల్ల పర్యాటకులు ముందుగా ప్రమాదాన్ని గుర్తించలేదు. అందుకే సాయం చేయడానికి వచ్చిన అసలు భారత సైపనికులను చూసి కూడా వణికిపోయారు. ఉగ్రవాదులు మళ్లీ ఆర్మీ దుస్తుల్లో తమపై దాడి చేయడానికి వచ్చారేమో అనుకొని సైనికులను చూసిన ఓ మహిళ తన చిన్నారిని ఏమీ చేయొద్దని బోరున విలపిస్తూ.. చేతులు జోడించి వారిని వేడుకుంది.

ఇతర పర్యటకులు కూడా భయంతో తమ పిల్లలను దాచడానికి ప్రయత్నించారు. ఓ సైనికుడు వారికి ధైర్యం చెప్తూ.. తాము భారత ఆర్మీ నుంచి.. మిమ్మల్ని రక్షించడానికే ఇక్కడికి వచ్చామని భరోసా ఇచ్చారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉగ్రవాద దాడిలో తన భర్త మరణాన్ని చూసి షాక్‌కు గురైన ఆ మహిళ అందులో నుంచి బయటకు రాలేక పోతున్నారని.. ఆ బాధలో రోదిస్తూనే ఉన్నారని భద్రతా బలగాలు పేర్కొన్నాయి. కశ్మీర్‌లో పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడుల్లో ఇది ఒకటి.

పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ మారణహోమానికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. దుండగులు అతి సమీపం నుంచి తుపాకులు ఎక్కుపెట్టి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడి చేశారు. 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాల్పుల శబ్దం విని అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టాయి. ప్రధాని మోదీ సూచన మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం రాత్రి శ్రీనగర్‌కు చేరుకున్నారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు. హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు- చేశామని చెప్పారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు-, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీ-ర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో



ఎండగడుదామని అన్నారు. 11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

# పేదోడికి సన్నబియ్యం బువ్వ అందించాలన్న ఆలోచన

(మొదటి పేజీ తరువాయి)

తాను సంతోషిస్తామని అన్నారు. అయితే సన్న బియ్యం పంపిణీ ని రాద్ధాంతం చేసే ప్రయత్నం చేయొద్దు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయాలనీ చాలా కార్యక్రమాలు కొనసాగిస్తుంది. ఎవరు హక్కుదారులు ఎవరు వాటదారులు అనే సందర్భం ఇది కాదు. సన్న బియ్యం తింటున్న ప్రజలకు ఇంకా ఏవిధంగా మేలు చేయాలనే ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఒకవైపు సన్న బియ్యం మరోవైపు ఇందిరమ్మ ఇల్లు ,కొత్త రేషన్ కార్డులు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించడానికి మెస్ చార్జీలు ,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం , ఉద్యోగ నియామకాలు చేశాం, సన్న వడ్లకి 500 బోనస్, కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు సన్న బియ్యం పథకం ఎలా ఉంది..? అని మంత్రి మల్లవ్వను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాము రేకుల గుడిసెలో నివాసం ఉంటున్నట్లు-చెప్పింది. మంత్రిని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు మల్లవ్వ మంచి భోజనం పెట్టిందన్న మంత్రి పొన్నం ప్రభాకర్ వారి కుంటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను ఉగాది పండుగ సందర్భంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సిద్ధిపేట జిల్లా, కోహెడ మండల కేంద్రంలో సన్న బియ్యం పథకం లబ్ధిదారులతో భోజనం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పథకానికి సంబంధించి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. సన్న బియ్యం పథకం ప్రజల మంచి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన చారిత్రాత్మక పథకంగా మారిందని, ఈ పథకం కింద, ప్రతీ పౌరుడికి కనీసం ఒకసారి సన్న బియ్యం తినేందుకు అవకాశం ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణలో మాత్రమే జరుగుతున్నందున, అది దేశంలో ఇతర రాష్ట్రాల ప్రేరణగా మారాలని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి పౌరుడికీ సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించిందని, ఉగాది పండుగ నుండి ఈ కార్యక్రమం ప్రారంభించా మన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి ఒక గొప్ప పథకమని మంత్రి పొన్నం అన్నారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింతగా ప్రజలకి చేరుకోవాలని, సన్న బియ్యం పథకంలోకి ప్రతీ పౌరుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు.జమ్మూ కాశ్మీర్ ఘటనపై కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఈ ఘటన చాలా బాధాకరం. ఇది రాజకీయాలక తీతంగా మనం ఖండించాలని అన్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం, ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా, కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని మంత్రి కోరారు.

# పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

ముందుకు పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గుజరాత్ మోడల్ గా చేపట్టాలని అధినాయకత్వం నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని అన్నారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలని అన్నారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుంది.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలి అని సూచనలు చేసింది. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని హెచ్చరించింది. ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే,



దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు.

# అందరి ఆమోదంతోనే భూభారతి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడ దన్నారు. దొరగారి గొప్పతనం ... స్వార్థంకోసం.. నలుగురు వ్యక్తులు.. నాలుగు గోడల మధ్య కూర్చొని ధరణి చట్టం తీసుకొచ్చారని.. ధరణి అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిష్ట్రేషన్లు జరగలేదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు- చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులే ప్రజల వద్దకు వస్తారని.. భూములున్న ఆసాములు, రైతులు తమ భూమి భద్రంగా ఉందని గుండెపై చేయి వేసుకుని నిద్దురపోవాలన్న లక్ష్యంతో భూభారతి రూపొందించామన్నారు. రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. పైలెట్ మండలాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారంకోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించ లేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. ఏ చట్టమైన ప్రజలకు చుట్టంలాగా, భద్రత కల్పించేలా ఉండాలే తప్ప ప్రజలకు శాపంగా మారకూడదన్నారు. ధరణి పేరుతో భూములు లాక్కున్న వారిపై చర్య లు ఉంటాయని, రాష్ట్రంలో అన్ని రెవెన్యూ గ్రామాలకు అధికారులను నియమిస్తామని మంత్రి తెలిపారు. మే10వ తేదీలోగా సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలే మండలాలకు వస్తారని తెలిపారు. గ్రామాల్లో భూదాన్, వక్ఫ్, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే నేరుగా ఫిర్యా దు చేసే అవకాశం ఈ చట్టంలో ఉందని, ఇందుకు సంబంధించిన సమాచారం రెవెన్యూ మంత్రి, కార్యదర్శి వద్దే ఉంటు-ందన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాలన కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు. మే నెల నుంచి ఇళ్లను ప్రారంభించేందుకు ప్రొసిడింగ్స్ అందిస్తామ న్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా ప్రభుత్వం రైతుభరోసా, రుణమాఫీ, మహాలక్ష్మి, సబ్సిడీగ్యాస్, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.సదస్సులో మంత్రి పొంగులేటితో పాటు- , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పాల్గొన్నారు.

# కాశ్మీర్ నుంచి పర్యాటకులు తిరుగుప్రయాణం

**శ్రీనగర్ నుంచి ప్రత్యేకంగా విమానాల ఏర్పాటు**

**6 గంటల వ్యవధిలోనే 3,300 మంది వెనక్కి**

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

**శ్రీనగర్,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** ప్రశాంతత చోటుచేసుకున్న కాశ్మీర్‌లో మరోమారు పర్యాటకులు వీడుతున్నారు ఎంతో ఆనందంగా గడుపుదామని వచ్చిన యాత్రికులు ఇక్కడి నుంచి స్వస్థాలకు బయలుదేరారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి భయభ్రాంతులకు గురిచేసింది. ఈ ఘటన తో వణికిపోయిన పర్యాటకులు వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని వీడుతున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో ప్రజలు సొంత ప్రాంతాలకు తిరుగు ప్రయాణమయ్యారు. కేవలం 6 గంటల వ్యవధిలోనే 3,300 మంది శ్రీనగర్‌ను వీడినట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి పర్యటకుల సురక్షిత ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. విమానాశ్రయంలో రద్దీ దృష్ట్యా ప్రత్యేక సదుపాయాలు కల్పించాం. ఆహారం, నీరు అందించాం. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీనగర్ ఎయిర్‌పోర్టు నుంచి 20 విమానాలు వెళ్లాయి. 3,337 మంది పర్యటకులు ఈ ప్రాంతాన్ని వీడారని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ప్రయాణికుల సౌకర్యం కోసం అదనపు విమానాలు అందుబాటులో ఉంచాం. టికెట్ ధరలు పెంచొద్దని విమానయాన సంస్థలను ఆదేశించాం. ఇప్పటికే అన్ని ఎయిర్‌లైన్లు టికెట్ క్యాన్సిలేషన్, రీషెడ్యూల్ ఛార్జీలను రద్దు చేశాయి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడులకు తీవ్ర వ్యతిరేకత, బాబుల్ రెడ్డీలో భారీ నిరసన

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** జమ్మూ కాశ్మీర్‌లోని పులమ ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులకు నిరసనగా, బాబుల్ రెడ్డి నగర్‌లో స్థానికులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వీధి వీధిగా సాగిన ఈ ర్యాలీలో ప్రజలు దేశ భద్రతా బలగాలకు మద్దతుగా నినాదాలు చేశారు. దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ, ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు , మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి దేశ హృదయాన్ని కలిచివేసింది. నిర్ఘాతంగా ప్రాణాలు కోల్పోయిన సైనికుల త్యాగాన్ని దేశం మరచిపోదు. దేశ భద్రత కోసం వీరు చేసిన త్యాగం వెలకట్టలేనిది. మేము ప్రతి ఒక్కరిని దేశ భద్రతా బలగాలకు మద్దతుగా నిలవాలని కోరుతున్నాం. యువత దేశభక్తి పట్ల చైతన్యంతో ముందుకు రావాలి. ఈ ర్యాలీ ద్వారా మనం దేశానికి, సైనికులకు మద్దతుగా ఉన్నామన్న సంకేతాన్ని పంపించాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ గుప్తా, ఉప్పల్ శీను, సందీప్, మల్లేష్, కాళిదాస్, సునీల్, కిషోర్, రాయుడు, జగన్, సురేష్, దినేష్, గోపాల్ నాయక్, కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ రజతోత్సవ సభను ఘనవిజయం చేద్దాం : కొంపల్లి జగదీష్

**మైలర్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను ఘనవిజయవంతం చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొంపల్లి జగదీష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలర్ దేవ్‌పల్లిలో గులాబీ జెండాలు రెపరెపలాడేలా గులాబీ మాయం సృష్టించాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ శ్రేణులు, యువత ఈ సభకు భారీగా తరలివచ్చి బీఆర్ఎస్ బలాన్ని మరోసారి ప్రదర్శించాలని కోరారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని విమర్శలు చేసే వారికి ఈ రజతోత్సవ సభ తగిన సమాధానంగా నిలవనుందని జగదీష్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సభ విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఈ సభ ద్వారా తెలంగాణ ఉద్యమం, అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించే బీఆర్ఎస్ శక్తిని ప్రజలకు మరోసారి చాటిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.



## పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన మైలర్‌దేవ్‌పల్లి నాయకుడు కళ్లెం లక్ష్మ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి 23 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని మైలర్ దేవ్ పల్లి డివిజన్ నాయకుడు కళ్లెం లక్ష్మ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భద్రతకు విఘాతం కలిగించే ఇటువంటి క్రూర దాడులు ఎంతగానో ఖండించదగినవే. దేశ మరియు శాంతికి ఇది ఒక పెద్ద అవమానం. అమాయక ప్రజలపై జరుగుతున్న ఈ రక్తపాతం దేశ ప్రజల మనసును కలచివేస్తోంది. ఉగ్రవాదాన్ని మూలంగా నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, వారికి తగిన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దేశ భద్రతకు తమ పార్టీ ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తుందని తెలిపారు.

## బి ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను విజయవంతం

### - ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని చంపాపేట డివిజన్ నందు జెండా పండుగ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్



నియోజకవర్గ ఎమ్మెల్యే జననేత అభివృద్ధి ప్రదాత దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విచ్చేసి చంపాపేట గాంధీ విగ్రహం వద్ద, కర్మన్ ఘాట్ వై.ఎస్.ఆర్.విగ్రహం వద్ద, బైరామల్ గూడ వద్ద జెండా పండుగ వేడుకలను జై బి ఆర్ ఎస్ జై జై బి ఆర్ ఎస్ నినాదాలతో ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మన నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, డివిజన్ తాజా మాజీ అధ్యక్షులు, ఉద్యమకారులు, పలు విభాగాల కమిటీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# పాహల్గాం ఉగ్రదాడిపై బీజేపీ నిరసన - పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం

### దేశ భద్రత కోసం ప్రతి భారతీయుడు ఒక జవానుగా సిద్ధం

### ఒక్కో జవాన్ ప్రాణం వెనుక కోట్లాది భారతీయుల గౌరవం

### భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** జమ్మూ కాశ్మీర్‌లోని పాహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ రాజేంద్రనగర్ సర్కిల్ బీజేపీ ఆధ్వర్యంలో ఆరంఘర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో, నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి నేతృత్వం వహించారు.

ఈ సందర్భంగా పాకిస్తాన్ దిష్టిబొమ్మ దహనం చేయబడింది. అమరులైన జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "భారత మాతాకీ జై! జమ్మూ కాశ్మీర్‌లో పాహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడి దేశానికి తలవంచే ఘటన. మన దేశ భద్రతా సిబ్బంది ధైర్యంగా దేశాన్ని రక్షిస్తుంటే, ఉగ్రవాదులు వెనకేసి దాడులు చేస్తారు. ఇది మానవత్వానికి, దేశ భద్రతకు, ప్రజాస్వామ్యానికి స్పష్టమైన సవాలు. ఈ ఘటన వెనుక పాక్ మద్దతుతో పనిచేస్తున్న ఉగ్రసంస్థలే ఉన్నాయని స్పష్టంగా తెలుస్తోంది. అలాంటి కుట్రలతో భారత్‌ను వెనక్కి నెట్టాలని చూస్తే అది కలలోనైనా సాధ్యం కాదు. మా దేశం శాంతికి ప్రతీక, కానీ శత్రు ముళ్లను తట్టుకునే శక్తి కలిగిన సింహం కూడా. కేంద్రంలో మోదీ ఉన్నారు



ఉగ్రవాదం వంటి చెలరేగిన కుట్రలను చూస్తూ ఊరుకోరు. దేశం మీద దాడి చేస్తే అది భారతీయుల గుండెలను తాకుతుంది. ఒక్కో జవాన్ ప్రాణం వెనుక కోట్లాది భారతీయుల గౌరవం ఉంటుంది. అందుకే పాక్ కు మేము స్పష్టంగా చెబుతున్నాం %-% మా సహనాన్ని పరీక్షిస్తే, దానికి తగిన ప్రతిఫలాన్ని అనుభవించాల్సి వస్తుంది. ఇదే సందేశంతో ఈరోజు మేము పాకిస్తాన్ దిష్టిబొమ్మను దహనం చేసి, అమరులైన వీర జవాన్లకు నివాళులు అర్పించాము. వారి త్యాగం వృథా కాదు. దేశ భద్రత కోసం ప్రతి భారతీయుడు ఒక జవానుగా సిద్ధంగా ఉన్నాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమురయ్య, , కోరని సదానంద్, భీమ అర్జున్ రెడ్డి, మహాలింగం గౌడ్,, ఎస్. విజయ్ కుమార్, కాడేంసుధాకర్, జోగిరవి, రాచూరి రాజశేఖర్, సోల్కర్ రెడ్డి,ఎన్ జగన్, డి.లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, జి. బాబురావు, డివిజన్ ప్రెసిడెంట్ అడికె జనార్ధన్ నర్సిరెడ్డి బబ్లు పాండు యాదవ్ శ్రీకాంత్ రెడ్డి ఉత్తం కిరణ్ శంకర్ రెడ్డి , సులిగె వెంకటేష్, కిరణ్ చారి,నాగేష్ యాదవ్, హరి కిషన్ జి, రవి కాంత్ రెడ్డి, ఎస్ విటల్, బండారి బాలకృష్ణ,, బిక్షపతి యాదవ్,సందీప్ ముదిరాజ్, వల్లూరి శ్రీనివాస్, కోరని క్రాంతి, రాహుల్ రెడ్డి, రావుల భాస్కర్, మురళీధర్ రెడ్డి,, మధుసూదన్ రెడ్డి, నర్సిరెడ్డి, రాకేష్ గౌడ్, కొండల్ అంజి, ఉమా, ఎడ్లకాడి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ఎన్టీఆర్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం...

**మొయినాబాద్,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో ఎన్టిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థినులు విజయ ప్రభంజనం మ్రోగించారు. 2025 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో వరుసగా ముగ్గురు విద్యార్థులు షేక్ అస్ర తబసుం, తిరునగరి వర్ష, గూడిపల్లి బ్లెస్సీ 993/1000 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ స్థానం లో నిలువడం హర్షనీయం. ఎంఈసి, సీఈసీ గ్రూప్ లో వరుసగా బ్యాగరి చతుర్వేద, గూడూరు అనుష్క 977, 975/1000 మార్కులు సాధించి ఆరవ స్థానంలో నిలిచారు. అదే విధంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ లో రమ్యశ్రీ, దేశవత్ వీణ భాయి 466/470 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నాలుగవ స్థానంలో నిలిచారు. ఎంఇసి లో అమిరెడ్డి నిఖిల 494/500 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. సి ఈ సి గ్రూప్ లో చిదురాల శ్రుతి, సుధా వర్మ 493/500 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం, ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు



275 మందికి గాను160 మందికి 90% పైగా మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం లో 240 మంది విద్యార్థినులకు గాను120మంది విద్యార్థినులు 90% పైగా మార్కులను సాధించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విద్యా సంస్థల



మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో.. ట్రస్ట్ సీఈఓ రాజేంద్ర కుమార్, డీన్ డాక్టర్ రామారావు, డైరెక్టర్ వెంకటేశ్వర్‌లు విద్యార్థులకు తమ అభినందనలు తెలియచేశారు.

# విద్యాభివృద్ధితో పాటు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి

### - చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి

**మొయినాబాద్,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** విద్యాపట్టాలు అందరూ పొందగలుగుతారు విద్యా పట్టాలతో పాటు సమాజ సేవలో పాలుపంచుకున్నప్పుడే వారికి గుర్తింపు లభిస్తుందని చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి అన్నారు. హిమాయత్నగర్ పరిధిలోని చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ ఫార్మసి విభాగంలో సాయిలక్ష్మీ పల్లా పీహెచ్ఎ పట్టా పొందారు.

ఈ సందర్భంగా పిహెచ్ఎలో డిజైన్ సిందాసిస్ అండ్ పాసిబుల్ బయాలజికల్ ఎవల్యూషన్ ఆఫ్ నోవెల్ 1.4 బెంజోకన్జంక్షన్ అనే అంశంపై సమర్పించిన పరిశోధన పత్రానికి సాయిలక్ష్మీ పల్లాకు పీహెచ్ఎ లభించింది. ప్రొఫెసర్ పులిగుల్ల శంకరయ్య పర్యవేక్షణలో సాయిలక్ష్మీ పల్లా పరిశోధన చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ పురుషోత్తంరెడ్డి చేతుల మీదుగా ఆమెకు బుధవారం విహెచ్ పట్టా కార్యక్రమాన్ని నిర్వహించి అందజేశారు. ఈ సందర్భంగా పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ ఫార్మసి విభాగంలో దేశానికి సేవ



చేయడం ఎంతో అభినందనీయమన్నారు. పట్టాలు పొందడం ఎంతో అవసరం ఉన్నా సమాజ సేవ కోసం కృషి చేయడం అంతే అవసరమన్నారు. దేశానికి పరిశోధనలు ఎంతో కీలకమైనవని మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త టెక్నాలజీతో పరిశోధనలు నిర్వహించి సమాజానికి ఉపయోగపడేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్ డైరెక్టర్ సువర్ణదేవి, అడ్మినిస్ట్రేషన్ అధికారి సాత్వికరెడ్డి, వైస్ ఛాన్సలర్ శంకర్ లింగం, రిజిస్ట్రార్ రవీందర్, రిసర్చ్ డీన్ ఆచార్య కిష్టఫర్, రాజేందర్ రెడ్డి జగదీష్ కుమార్, శంకరయ్య, కుమారస్వామి, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదుల దాడులను ఖండించిన అందెల

**మహేశ్వరం,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** కాశ్మీర్ లో పహల్గం ప్రాంతంలో ఉగ్రవా జరిపిన కిరాతక దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ దారుణ ఘటనకు నిరసనగా, మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందేల శ్రీరాములు హాజరై, ఉగ్రవాదంపై ఘాటుగా స్పందించారు. "దేశాన్ని విడదీసే కుట్రలకు తలవంచే ప్రసక్తే లేదు. ఉగ్రవాదాన్ని జాతీయ ఐక్యతతో సమూలంగా నిర్మూలించాలి," అని ఆయన దృఢంగా తెలిపారు. ఈ సందర్భంగా అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఈ దాడిని బీజేపీ నేతలు తీవ్రంగా ఖండిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భద్రతా బలగాల పోరాటానికి అఖండ మద్దతుగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సామ సంజీవరెడ్డి , గుర్రం మల్లారెడ్డి, ఎం రాజశేఖర్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, రామోజీ అమిత శ్రీశైలం చారి, రమాదేవి శ్రీనివాస్ బడంగ్పేట్ కార్పొరేషన్ క్లస్టర్ 2 అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి, మాజీ అధ్యక్షులు చేరుకుపల్లి వెంకటరెడ్డి, తుక్కుగూడ మాజీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, చిత్రం శ్రీనివాస్, కళ్లెం లక్ష్మారెడ్డి, రేసు నరసింహారెడ్డి, కె ప్రకాష్ రెడ్డి, రావుల మల్లేష్, లాలా సందీప్, కుంటి భాస్కర్, జగదీశ్వర్ రాజ్, బంగారు రాజ్ కుమార్, తీగల సురేందర్ రెడ్డి, దేశపాక జగన్, సమ సుధాకర్ రెడ్డి, అంకం శ్రీనివాస్ గౌడ్, మంగపతి నాయక్, భువనచంద్ర,జి మల్లేష్, అగిరిశెట్టి సైదులు, శశిధర్ రెడ్డి, అంతడుపుల మహేందర్, సతీష్ నంద,ఏ శ్రీనివాస్, పవన్ కుమార్, కిరణ్, నవారు రోహిత్ రెడ్డి, తిరుమలేష్, ఉదయ్, బాలు, రాజేందర్ రెడ్డి, కృష్ణ యాదవ్, అనేకమంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

## పహల్గాంలో ఉగ్రదాడిపై ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద దాడిపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పర్యటన కోసం వెళ్లిన అమాయక ప్రజలపై ఉగ్రవాదులు కాల్పులు జరపడం బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి నివాళులర్పించిన ఆయన, ఇలాంటి దాడులు దేశ భద్రతకు సవాల్‌గా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను వెంటనే గుర్తించి ఏరివేయాలని సైనికులకు విజ్ఞప్తి చేశారు.




భారత దేశంలో ఉగ్రవాదానికి చోటు ఉండకూడదు. కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని ఈ చోరపాటును పూర్తిగా నిర్మూలించాలి, అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల ఆత్మలకు శాంతి కలగాలని దేవునిని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ధనుంజయ్, కాశీగారి యాదగిరి, బాస శ్రీనివాస్, నాని, ఆంజనేయులు, యంజాల శేఖర్, అర్జున్, లక్ష్మరెడ్డి, ఖలీల్, మసున వెంకటేష్, శరణమ్మ, వజ్రమ్మ, లావణ్య, పుష్ప, రాధా రెడ్డి, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ లోయలో కాల్పులు జరిపిన ఉగ్రవాదులను పట్టుకొని కాల్చి చంపాలి : లింగంగౌడ్

**సికింద్రాబాద్,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** కాశ్మీర్ లోయలోని అనంత నాగ్ జిల్లా పహల్గంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో మరణించిన వారి కుటుంబాలకు బీసీ సంక్షేమం తరఫున ప్రగాఢ




సానుభూతిని తెలియజేస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉగ్రవాదుల దాడిలో మరణించిన హైదరాబాద్ కు చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి మనీశ్ తివారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ప్రకృతి అందాలను వీక్షించడానికి వచ్చిన పర్యాటకులపై హఠాత్తుగా దాడికి పాల్పడడం పిరికి పందుల చర్యగా అభివర్ణించారు.సైనిక దుస్తుల్లో వచ్చి అమాయకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడం అనేది చేతకాని తనానికి నిదర్శనం.ఉగ్రవాదుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కటినంగా వ్యవహరించాలని, దీనికి ప్రతీకారం తీర్చుకోవాల్సి ఒదేనని కాల్పులకు పాల్పడిన నిందితులను త్వరగా పట్టుకొని కాల్చి చంపాలని అప్పుడే చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు.

ఇలాంటి చెత్త వేదవలకు భూమిపై జీవించే హక్కు లేదని అన్నారు.మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మహేష్ గౌడ్, మునుకుంట్ల సైదులు శరత్ వంశీ సందీప్ వీర రాజు జగన్ శ్రీనివాస్ వెంకటేష్ సతీష్ నరేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 28న సిపిఎం చలో కలెక్టరేట్ మహా ధర్నాను జయప్రదం చేయండి

**వేముల భిక్షం సిపిఎం మండల కార్యదర్శి కార్యదర్శి పిలుపు**



**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కై డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 28వ తేదీన సిపిఎం చలో కలెక్టరేట్ మహాధర్నాను నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాలో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పిలుపునిచ్చారు.

బుధవారంరోజున ఆత్మకూరు మండల కేంద్రంలో మహాధర్నా కరపత్రం ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 28న యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యల సాధనకై చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని తెలిపారు భునగిరి జిల్లా పార్టీ కార్యాలయం నుండి ఉదయం 11 గంటలకు పాదయాత్ర ప్రారంభించి కలెక్టరేట్ మహాధర్నా వరకు చేరుకుంటుం దని తెలిపారు పాలకులు మారిన పాలన తీరు మారడం లేదని ప్రజా సమస్యలపై సమగ్ర ప్రణాళిక లేక అనేక సమస్యలు పెండింగ్ లోనే ఉన్నాయని ప్రాధాన్యత క్రమంలో చేపట్టాల్సిన సమస్యలు పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో ఏళ్ల తరబడి నాన్చుతున్న వైనం ఉందన్నారు. జిల్లాలో సాగునీటి సమస్య కీలకంగా మారి ఈ ప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని బసాపురం రిజర్వాయర్ పనులు రెండు దశాబ్దాలు కావస్తున్న పూర్తి చేసి సాగునీరు అందించలేకపోయారన్నారు మూసి జల కాలుష్యంతో ప్రజల బ్రతుకులు ఆగమవుతున్న ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేకపోతున్నారని విమర్శించారు ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించే ఉద్దేశంతో గత 20 సంవత్సరాల క్రితం ప్రారంభమైన బునాది గాని కాల్వ పనులు నేటికీ పూర్తి చేయలేకపోయారని నిధుల ప్రకటన తప్ప ఆచరణలో పనులు పూర్తిచేసి నీరును అందించలేకపోయారని కనీసం ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 24 గంటల వైద్య సేవా కేంద్రాలుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించి అధికారుల ద్వారా లబ్ధిదారులు ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు 28న జరిగే ఈ మహా ధర్నాకు జిల్లావ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు, వంటి పిండి గోపాల్ రెడ్డి, రచ్చ గోవర్ధన్, గుండెబోయిన స్వామి , నాయిని రామిరెడ్డి, మల్లెల శ్రీశైలం, నాయిని కృష్ణారెడ్డి, బిక్షం, లోడి చంద్రయ్య, యాట వెంకన్న, కన్నెబోయిన స్వామి, ఏపూరి బుగ్గ రాములు, తదితరులుపాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్‌తో ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని చేజార్చుకోవద్దు

- **సద్వినియోగం చేసుకోవాలని సూచన**
- **అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు ఇంతకంటే అవకాశం మరొకటి ఉండదు.**
- **ఈ నెల 30లోగా చేసుకుంటే 25 శాతం ద రాయితీ వర్తింపు**
- **భూ యజమానులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ నిర్ణీత గడువు లోగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాల్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి తో కలిసి కలెక్టర్ ఎల్ఆర్ఎస్ కు సమర్పించిన ఎల్1, ఎల్2, ఎల్3 దరఖాస్తు లపై అవగాహన పరుస్తూ, జిల్లాలోని భూ యజమానులు అందరితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రతి ఒక్కరినీ ఎల్.ఆర్.ఎస్. పై వారికి ఉన్న అవగాహన ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. యొక్క విశిష్టత వివరించారు. వారి సందేహాలను నివృత్తి పరుస్తూ, ఎల్.ఆర్.ఎస్‌పై నెలకొన్న అపోహలను తొలగింపచేశారు. ఈ నెల 30వ తేదీ నాటికి ఎల్ ఆర్ ఎస్ రాయితీ గడువు ముగుస్తున్నందున త్వరపడాలన్నారు. గడువు పొడిగించే అవకాశం లేకపోవచ్చునని, మళ్లీ ఇటువంటి అవకాశాలు రావని, భూ యజమానుదారులు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో అర్హులైన వారందరు ఎల్ ఆర్ ఎస్ రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని మరోసారి గుర్తు చేశారు. ఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందన్నారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఈ నెల 30వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు. రుసుము చెల్లించిన వారి దరఖాస్తును అధికారులు పరిశీలించి సత్వరమే అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది తమ ప్లాట్లను, అనధికార లే ఔట్లను రాయితీతో కూడిన రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకున్నారని అన్నారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి, అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలియజేసారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్.ఆర్.ఎస్. రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు.

క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని స్పష్టం చేశారు. అర్హులైన వారందరు ఏప్రిల్ 30వ తేదీ లోపు క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ప్రభుత్వం కల్పించిన రాయితీ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఈ గడువు మార్చి 31తో ముగియగా, ప్రభుత్వం ఏప్రిల్ 30వ తేదీ అనగా ఈ నెలాఖరు వరకు గడువు పొడిగించిందని అన్నారు. రాయితీ వర్తింపునకు ఇదే చివరి అవకాశం అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఎల్.ఆర్.ఎస్. అవగాహన కార్యక్రమంలో జెడ్పి సి.ఈ.ఓ. శోభారాణి, భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీఓలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, పంచాయతీ అధికారిణి సునంద, భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్లో హిందువులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన మారణకాండకు నిరసనగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన బిజెపి శ్రేణులు





**నారాయణపురం,ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య):** నిన్న కాశ్మీర్ లోయలోని పెహల్గాంలో విహారయాత్రకు వెళ్లిన భారతీయ హిందువులను పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు అతి కిరాతకంగా కాల్చి చంపిన సంఘటనకు నిరసనగా ఈరోజు బీజేపీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ గారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహం దగ్గర నుండి అంబేద్కర్ విగ్రహం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం పాకిస్తాన్ జాతీయ జెండాను తగలబెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి గారు మాట్లాడుతూ నిన్న కాశ్మీర్ లోయలోని పహల్గాం పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదులు అక్కడికి వెళ్లిన పర్యాటకులను మీరు హిందువా ముస్లిమా అని అడిగి పాయింట్లు విప్పదీసి హిందువులని నిర్ధారించుకున్న తర్వాత కేవలం హిందువులనే చంపడం చాలా దారుణమైన చర్య అని దీనిని ఖండిస్తూ ఈరోజు దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది

ఈ సందర్భంగా హిందువులందరూ ఏకం కావాలని,ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న వివిధ రాజకీయ పార్టీల కుహనా లౌకికవాదుల మాయలో పడొద్దని ఏదో ఒక రోజు ఆ ఉగ్రవాదం దేశమంతా పాకి మన ప్రాంతానికి కూడా వచ్చే ప్రమాదం ఉంది.

కాబట్టి తీవ్రవాదులకు వ్యతిరేకంగా హిందూ ధర్మ రక్షణ కోసం దేశం కోసం పనిచేసే భారతీయ జనతా పార్టీని భారత దేశంలోని హిందువులంతా ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చనగోని దేవేందర్ యాదవ్ భాస్కర్ నరసింహా వంగరి రఘు జక్కర్తి బిక్షం బండమీది కిరణ్ గూడూరు ఇంద్రసేనారెడ్డి ఉస్కాగుల గిరిబాబు గౌడ్ సుర్వి వెంకటేష్ గౌడ్ బద్దం యాదయ్య గౌడ్ గూడూరు మంజునాథరెడ్డి నర్రి నరసింహా జక్కర్తి నరసింహా నెల్లికంటి శ్రీశైలం వెలిజాల శీను గుండ మల్లేష్ యాదవ్ పందుల వెంకటేష్ గౌడ్ వీరమల్ల జంగయ్య గౌడ్ చిలువేరు వెంకటేష్ నెల్లికంటి నరసింహ బద్దం కిరణ్ ఈశ్వరయ్య పాలకూర లింగస్వామి నీళ్ల సురేష్ చింతల గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్ము కాశ్మీర్‌లో పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరుతూ భాజపా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**మోత్కూరు ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య):** ఈనెల 22 న జమ్మూ కాశ్మీర్ లో జరిగిన హిందువులే లక్ష్యంగా ఇస్లామిక్ తీవ్రవాదులు పర్యటకులను విచక్షణ రహితంగా కాల్చి చంపడాన్ని నిరసిస్తూ. మరణించిన అమరులకు ఆత్మకు శాంతి కలగాలని బుధవారం నాడు మోత్కూరు లోని అంబేద్కర్ చౌరస్తా నుండి చెరువు కట్ట (శ్రీకాంత్ చౌరస్తా) వరకు కొవ్వొత్తుల ప్రదర్శన బా జ.పా. పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ అమాయకులైన పర్యాటకులను ఇస్లామిక్ తీవ్రవాదులు హిందువులని నిర్ధారించుకున్న తర్వాతనే చంపివేశారని ఆరోపించారు దేశంలో మెజార్టీ అయిన హిందువులకు రక్షణ లేకుండా పోయిందన్నారు మైనార్టీలకు ఏదైనా అన్యాయం జరిగితే సహించలేని సెక్యులర్ పార్టీల నాయకులు ఈ సంఘటనపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు సెక్యులర్ అని చెప్పుకునే పార్టీలకు హిందువుల ఓట్లు కావాలి కానీ వారి ప్రాణాలు అక్కర్లేదా అని ప్రశ్నించారు దేశంలో ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న పూర్తి స్థాయిలో రూపుమాపవలసిందేనని అన్నారు. ఈ ఉగ్రవాదాన్ని ఆపకపోతే హిందువులే తీవ్రవాదులుగా మారే ప్రమాదం ఉందన్నారు. ఈ ఉగ్రవాదులదాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు అమాజులను మరణాలకు కారణమైన ఉగ్రవాదులకు కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బా.జపా.మోత్కూరు పట్టణ అధ్యక్షులు చాడ మంజుల జిల్లా నాయకులు కొనతం నాగార్జున రెడ్డి గౌరు శ్రీనివాస్ పోచం సోమయ్య, చేకూరి మల్లేశం కందుకూరి ప్రకాష్ ,ఎడ్ల రాము ,ముత్తినేని తిరుమలేష్ కాంభోజు మహేందర్, తీగల శ్రీధర్ గౌడ్ అన్నేపు సత్యనారాయణ మహిళా మోర్చా నాయకులు కొత్తకొండ ఉషారాణి మధు సోమేశ్వరి ,టంగుటూరు వెంకన్న ,బీసు మధు, వనం అంజయ్య, బద్దం మహేందర్ రెడ్డి ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని శ్రీచైతన్య పాఠశాలను రద్దు చేయాలని

# ఏ.ఐ.ఎస్.ఎఫ్., ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ధర్నా



**మోత్కూరు, ఏప్రిల్ 23 ( వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు లేకుండా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో నడిపిస్తున్న శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలను వెంటనే గుర్తింపు రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య, రాష్ట్ర నాయకులు ఉప్పుల శాంతి కుమార్ భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు బుర్రు అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఏ.ఐ. ఎస్.ఎఫ్., ఎస్ ఎఫ్ ఐ. (విద్యార్థి సంఘాల) ఆధ్వర్యంలో ఆ పాఠశాలను గుర్తింపు రద్దు చేయాలని ఆ పాఠశాలఆవరణంలోనే ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది నుంచి కార్పొరేట్ పాఠశాల పేరుతో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో అక్రమంగా నడిపిస్తున్న ఈ పాఠశాలపై గతంలో డి ఈ ఓ కు., ఎంఈఓ కు. ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. యు. డి. సి. పేరు నమోదు కాకుండానే అకాడమిక్ సంవత్సరం పూర్తి చేసిన శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థులను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ పాఠశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని కోరారు.

లేనియెడల తమ సంఘాల ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ,యా.విద్యార్థి సంఘం నాయకులు చిప్పలపల్లి చరణ్, జిల్లా రాకేష్ చందు తదితరులు పాల్గొన్నారు.






# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**మోత్కూరు, ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణానికి చెందిన మాజీ ఎంపిటిసి ముద్దం జయశ్రీ మనవడు హిమాన్సు కుమార్‌ను మొదటి పుట్టినరోజు స్థానిక జి.ఎం.ఆర్. ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ హాజరై హిమాన్సు కుమార్‌ను(చిన్నారున్ని) ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుని తల్లిదండ్రులు ముద్దం విజయలక్ష్మి- లెనిన్ కుమార్, డి.సి.సి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా నాయకులు అవిశెట్టి ఆవిలిమల్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, సింగిల్ విండో చైర్మన్ పేలాపూడి వెంకటేశ్వర్లు, మాది ఎంపిటిసి కురిమిళ్ళ ప్రమీల, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలినేని ఆనందమ్మ,స్వామి రాయుడు, మెంట నాగేష్, చింత సోమ నర్సమ్మ, బండారు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# మార్కెట్‌లలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరగాలి

**కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు ను వేగవంతంగా జరగాలి అని రామన్నపేట పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి అన్నారు. బుదవారం నాడు మండలంలోని సర్నేనిగూడెం, ముత్తిరెడ్డి గూడెం, సిరిపురం, తుమ్మలగూడెం, భోగారం, నిధాన్ పల్లి, కొత్తగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను



ఆకస్మికంగా సందర్శించి, పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో సిబ్బంది ఆలస్యం చేయకుండా, శుభ్రపర్చిన ధాన్యాన్ని సీరియల్ ప్రకారం వెంటనే క్వాంట వేసి, ఆలస్యం చేయకుండా లోడ్ చేసి పంపాలని, క్వాంట పూర్తి అయిన రైతుల వివరాలు వెంటనే ట్యాబ్ ద్వారా నమోదు చేయాలని సూచించారు. వేసవి కాలంలో కూడా అకాల వర్షాలు కురుస్తున్నాయి కావున రైతులు మార్కెట్ లలో ఉంచిన ధాన్యం ను తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గురుకుల విద్యార్థిని శరణ్య

**మోత్కూరు, ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య):**



మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన రేవల్లి శరణ్య అడ్డగూడూరు మండల పరిధిలోని మంగమ్మ గూడెంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ద్వితీయ సంవత్సరంలో శరణ్య ఎం.పీ.సీ గ్రూప్ లో 1000 మార్కులకు గాను 881మార్కులు సాధించారని ఆమె తల్లిదండ్రులు రేవల్లి రమణ, రవి ప్రసాద్ లు ఒక ప్రకటనలో తెలిపారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన శరణ్య కష్టపడి ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల స్థానికులు నోముల రమేష్ నేత, త్గొంట భాస్కర్, బద్దుల చిట్టిబాబు, లెంకల సుజాత, వేణు, అంబటి విజయ్ కుమార్ , కస్తూరి వీరస్వామి ఎర్రవెల్లి నాగేశ్వరరావు లు అభినందించారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 23/04/2025, బుధవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 17,12,456/-**

**శ్రీ స్వామి వారికి 1170 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 58,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,42,550/- |
| కైంకర్యములు | - | 1,600/- |
| సుప్రభాతం. | - | 5,500/- |
| బ్రేక్ దర్శనం. | - | 96,600/- |
| వ్రతాలు | - | 98,400/- |
| వాహన పూజలు | - | 7,200/- |
| VIP దర్శనం | - | 1,20,000/- |
| ప్రచారశాఖ | - | 13,800/- |
| పాతగుట్ట | - | 33,650/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,36,500/- |
| యాదఋషి నిలయం | - | 54,420/- |
| సువర్ణ పుష్పార్చన | - | 52,432/- |
| శివాలయం | - | 7,000/- |
| శాశ్వత పూజలు. | - | 55,000/- |
| పుష్కరణి | - | 1000 /- |
| ప్రసాదవిక్రయం | - | 7,13,660/- |
| లాకర్స్ | - | 200/- |
| అన్నదానం | - | 13,764/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | 1180 /- |








## శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ సాయి సేవ సమితి ఆధ్వర్యంలో రైతులకు హమాలీ కూలీలకు మార్కెట్ కి వచ్చే ప్రజలకు ఉపయోగపడే విధంగా వారి దాహార్తిని తీర్చాలని సామాజిక దృక్పథంతో శ్రీ సాయి సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి, సోలిపురం అరుణ రంగస్వామి గౌడ్ మరియు హమాలీ కూలీలు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలి

**- డి.సి.సి.ఉపాధ్యక్షులు సోమిరెడ్డి**

**మోత్కూరు,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** యువత చెడు మార్గాలకు వెళ్లకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి కోరారు. బుధవారం నాడు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని నార్కట్ పల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన "మనోహర్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ



కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం ద్వారా ప్రవేశ పెడుతున్న స్వయం ఉపాధి సంక్షేమ పథకాలను సైతం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ సర్వీసింగ్ నిర్వాహకులు బండారు వేణు, దుపెల్లి శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగొని రామచంద్రు,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎం డి సమీర్, వివిధ సంఘాల నాయకులు కారుపోతుల వెంకన్న, బయ్యని రాజు,కారుపోతుల శ్రీనివాస్, లెంకల వేణు,జినుకల కనకయ్య,మెంట నగేష్,బబ్బూరి రమేష్, ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్,బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

## ధాతృత్వం చాటుకున్న గడ్డం దశరత గౌడ్

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో ని సరస్వతి విద్యాలయం ఇ/మీ పాఠశాల లో నిర్వహించిన కార్యక్రమంలో నిరుపేద కుటుంబానికి చెందిన జంపాల లావణ్య (ఇద్దరు కుమారులు) విద్యార్థులకు ఆదర్శ నంది అవార్డు గ్రహీత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం దశరథ గౌడ్ 20000 రూపాయల ఆర్థిక సహాయం చేసి వారి




కుటుంబానికి అండగా ఉంటా నాని మాట ఇచ్చారు ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త పాఠశాల కరస్పాండెట్ తోర్ర విష్ణు మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్న మా ఏకైక పాఠశాల సరస్వతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు వేసవి సెలవుల్లో బావులు,చెరువులు దగ్గరకు వెళ్లవద్దు అని జాగ్రత్తగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంజాల నరసయ్య గౌడ్ వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య పేరెంట్స్ కమిటీ చైర్మన్ బూడిది శేఖర్ గౌడ్ చెరుకు శ్రీను గౌడ్ ఉపాధ్యాయులు చెరుకు విష్ణు యాసీన్ సుధాకర్ సంతోష మాధవి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యుడు-చంద్రుడు-భూమిపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**రామన్నపేట,ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని డాన్ బోస్కో స్కూల్ లో బుధవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకి సూర్యుడు చంద్రుడు మరియు భూమి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ కొండూరు సత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులకు సౌర వ్యవస్థ ,సూర్యుడు, చంద్రుడు మరియు భూమి గురించి అవగాహన కల్పించామని అన్నారు. విద్యార్థులకు సౌర వ్యవస్థ మరియు దానిలోని భాగాల గురించి సూర్యుడు చంద్రుడు మరియు భూమి యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఆసక్తి పెంచడం మరియు అంతరిక్షం నక్షత్రాల గురించి మరింత తెలుసుకోవడానికి ప్రోత్సహించడం జరిగిందని అన్నారు. సూర్యగ్రహణం మరియు చంద్రగ్రహణం ఈ గ్రహణ గురించి మరియు ఎలా జరుగుతాయో విద్యార్థులు తెలుసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పివిన్ జనార్దన్ రావు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




# పల్లెర్లలో మన ఊరు మన బడి కార్యక్రమం

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా మాట్లాడుతూ.. ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అనే నినాదంతో ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు . పిల్లలకు అక్షర జ్ఞానం కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తూ ప్రభుత్వ బడులను నడిపిస్తుంటే పిల్లల తల్లిదండ్రులు మాత్రం ప్రైవేట్ పాఠశాల లోనే వారి పిల్లలను చదివిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . వేసవి సెలవుల తరువాత పాఠశాల ప్రారంభం కాగానే గ్రామ ప్రజలు , యువత అంత ఏకమై ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అని ఇంటింటికి తిరిగి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే బాధ్యత తీసుకోవాలని కోరారు . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కోరుకంటి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించడానికి అఖిల పక్ష నాయకులు , గ్రామ ప్రజలు , యువత సహకరించరించాలని కోరారు . ప్రతి గ్రామానికి దేవాలయం ఎంత ముఖ్యమో విద్యాలయం కూడా అంతే ముఖ్యం అని అన్నారు . మన పాఠశాలలో అన్ని మౌళిక సదుపాయాలు ఉన్నాయని ప్రశాంత వాతావరణం నాణ్యమైన విద్య మన ఉపాధ్యాయులు అందిస్తున్నారని తెలిపారు . మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ మాట్లాడుతూ పల్లెర్ల గ్రామానికి ఒక్క ప్రైవేట్ పాఠశాల వాహనాలు రావొద్దు అని డిమాండ్ చేశారు . మా ఊరు పిల్లలను మా ఊరిలోని చదివిస్తాం అని అన్నారు . రేపటి నుంచి ఒక్క ప్రైవేట్ పాఠశాల వాహనం వచ్చిన గ్రామ పంచాయతీ దగ్గర నిరాహారదీక్ష చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శ్రీనివాస్ రావు , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య , గ్రామ నాయకులు పొడుగు వెంకటేష్ , సోలిపురం ప్రతాప్ రెడ్డి , కంబాలపల్లి కిష్టయ్య , ఉపాధ్యాయులు వెంకట్ నర్సయ్య , శంకర్ , విజయ్ కుమార్ రెడ్డి , త్యాగరాజు , శేఖర్ , షమీమ్ , సమీనా , నాగమల్లు , రవీందర్ , విజయ , మోహన్ , వేణు , గ్రామ ప్రజలు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# ఈ నెల 28న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

**మోత్కూరు,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల సాధన జిల్లా సిపిఎం పార్టీ కార్యాలయం నుండి పాదయాత్ర చేస్తూ, కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, సి.పి.ఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. బుధవారం నాడు మోత్కూరు మండలం రాగిబావి గ్రామంలో ధర్నాకు సంబందించిన కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు సాగునిరందించే బస్వాపురం, గంధమల్ల రిజర్వాయర్ ప్రాజెక్ట్ లు 4 దశాబ్దాలు గడిచిన పూర్తి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, పేదలకు విద్యా, వైద్యం,ఉపాధి కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమైయ్యారని ఆరోపించారు. సామాన్యులకు అందుబాటులో లేకుండా పెరుగుతున్న నిత్యావసర ధరలు చూసి కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందని ..వాటిని



నియంత్రించాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేసి ఆత్మకూర్ (ఎం) మోత్కూర్, అడ్డగూడూరు మండలాలకు సాగు, త్రాగు నీరు అందించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించటంతో నే తమ ఉద్యమ పోరాట ఫలితమే రాష్ట్ర ప్రభుత్వం 267 కోట్లు నిధులు మంజూరు చేసిన పనులు ప్రారంభించటంలో సున్నా" నే అన్నారు.జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల సాధన కోసం ఈ నెల 28 న కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాలో పార్టీలకు అతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, యేన్నం వెంకట్ రెడ్డి, గనగాని అండాలు, పసునూరి రాములమ్మ, ఎన్నం కళమ్మ మెందు లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు మార్గంలోకి వెళ్లకుండా వేసవి సెలవులలో జాగ్రత్తలు పాటించాలి

**- అవకాశాలకు నెలవు వేసవి సెలవులు**

**మోత్కూరు, ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో ఉన్నత పాఠశాలలకు ఈనెల 24 నుండి జూన్ 11 వరకు రాష్ట్ర ప్రభుత్వం (50 రోజులపాటు) సెలవులు ప్రకటించింది. ఈ నేపథంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రభుత్వ ప్రైవేట్ , గురుకుల, సి. బి.ఎస్ .ఈ. దాదాపు 3000 పాఠశాలలు ఉన్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆయా పాఠశాలలో 3 లక్షల 50 వేల మంది విద్యనభ్యసించారు. ఈనెల 22న ఇంటర్ ఫలితాలు ప్రభుత్వం ప్రకటించింది. మరో వారం రోజులలో టెన్త్ ఫలితాలు రానున్నాయి. విద్యార్థులు చెడు మార్గాలకు వెళ్లకుండా తమ



చదువులను ఉన్నత విద్యకోసం ఉపయోగించుకోవాలని,, సమయాన్ని వృధా చేయకుండా ఈ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు మండలం పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ అన్నారు. బుధవారం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేసి మాట్లాడారు. వేసవి సెలవులలో తల్లిదండ్రులు చెప్పకుండా పిల్లలు ఎక్కడికి వెళ్ళవద్దని... సరదాల కోసం ఈత వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దర్శనం వెంకన్న, గాదే, వెంకటేశ్వర్లు ,ముక్కామల లింగమల్లు, బండారు మల్లయ్య, వంగూరి యాదయ్య, కురిమేటి కృష్ణవేణి, చిరుమర్తి యాదయ్య, డి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లా 2024-2025 విద్యాసంవత్సరము నకు గాను ఉత్తమ పలితాలు సాదించడంతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సి.రమణిని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శాలువా కప్పి సన్మానిస్తూ అభినందించారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాలలో 6,208 విద్యార్థులకు గాను 3,634 మంది ఉత్తీర్ణత చెంది రాష్ట్రంలో 14వ స్థానం పొందిందని, అలాగే రెండవ సంవత్సర ఫలితాలలో 5,530 విద్యార్థులకు గాను 3,756 మంది ఉత్తీర్ణత చెంది రాష్ట్రం




లో 14 వ స్థానం పొందిందని జిల్లా విద్యాశాఖ అధికారి రమణి కలెక్టర్కు వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఫలితాలు గత సంవత్సరము కంటే అత్యుత్తమంగా రావడం అభినందనీయ మని అందుకు కృషి చేసిన విద్యాశాఖ అధికారులను పేరుపేరునా అభినందిస్తూ విద్యలో జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు నిరంతరం శ్రమించాలన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**మోత్కూరు, ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య):** గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వైద్య సదుపాయాలు కల్పనకు శ్రీ లక్ష్మీనర్సింహ్మా స్వామి దంత వైద్యశాలను



స్థానికులు సునీల్ అనే యువకుడు మోత్కూరు పట్టణంలో ఏర్పాటు చేయడం శుభ పరిణామని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి అన్నారు..బుధవారం నాడు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద శ్రీ లక్ష్మీనరసింహస్వామి తంత వైద్యశాలను ప్రారంభించి సోమిరెడ్డి మాట్లాడారు. మోత్కూరు, గుండాల ఆత్మకూర్యం అడ్డగూడూరు ( నాలుగు మండలాల స్థాయిలో ) సరైన దంత వైద్యశాలలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే నేపథ్యంలో ఇక్కడ దంత వైద్యశాల ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తమ వైద్యశాల నుంచి మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు జినుకల కనకయ్య, బుషిపాక రమేష్, కారు పోతుల వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ మహ్మద్ సమీర్, లెంకల వేణు, మెంట నగేష్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు బయ్యని రాజు, మహ్మద్ ఖలీల్, ఆలకుంట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట,(వార్త వేదిక సూర్య):**

రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన బడుగు పుల్లయ్య కుమారుని వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. రామన్నపేట మండలం ఇస్కిల్లా గ్రామానికి చెందిన బిఆర్ఎస్వి నాయకులు వల్లమళ్ల సూర్య ప్రకాష్ వివాహము రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరు మర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈకార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభం పాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం, ఎండి అమీర్,మాజీ సర్పంచ్ బందెల యాదయ్య ,జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, నాయకులు కోనూరు ముత్తయ్య, జెట్టి శివప్రసాద్, ఆవుల శ్రీధర్, చిన్న పాక రమేష్, బొలుగుల కృష్ణ, కావటి లింగయ్య, నల్ల సైదులు, కొండగడప చింటూ, పనాంస మహేష్, దడిపల్లి మహేష్ ,ఎడ్ల సురేష్ ,ఎండి రఫీద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన గురుకుల పాఠశాల యజమాన్య సంఘం ప్రతినిధులు

**మోత్కూరు, ఏప్రిల్ 23 (వార్త వేదిక సూర్య):** అద్దే భవనాలలో నడుస్తున్న గురుకుల పాఠశాలలకు గత కొద్ది నెలలునుంచి అద్దె బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించక పోవడంపై తాము త్రీవ ఇబ్బందులు పడు తున్నామని ఉమ్మడి నల్గొండ గురుకుల భవనాల యజమాన్యం సంఘం అధ్యక్షులు చౌగాని సత్యం గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడారు. అదే భవనాలకు కిరాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ అద్దె భవనాల యజమాన్యం సంఘాల ప్రతినిధులు బుధవారం హైదరాబాద్ లో మంత్రుల కార్యాలయంలో బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసినట్లు చెప్పారు. భవన నిర్మాణాలకు తాము బ్యాంకు నుంచి అప్పు తీసుకొని నిర్మాణాలు చేపట్టామన్నారు.గత 12 నెలల నుంచి అద్దె భవనాలకు రాష్ట్ర ప్రభుత్వం కిరాయిలు చెల్లించకపోవడం వల్ల ప్రైవేట్



గా తీసుకొచ్చామని ... వడ్డీ పెరుగుతుంది కానీ.. అద్దె భవనాలు కిరాయిలు మాత్రం ప్రభుత్వం చెల్లించక పోవడం వల్ల తాము ఆర్థిక భారంతో త్రీవంగా నష్టపోతున్నమని మంత్రి ప్రభాకర్ దృష్టి తీసుకపోగా ఆయన సానుకూలంగా స్పందించి 20 రోజులలో సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు సత్యం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య సామ్రాట్, బాలయ్య గౌడ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లి కానుక అందజేసిన లక్ష్మారెడ్డి

**వలిగొండ, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):**

మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన సిరికొండ రామ్ గోపాల్ ఉమా కూతురు శైలజ వినయ్ కుమార్ వివాహం బుధవారం మండల కేంద్రంలోని దోనూరి ప్రతాప్ రెడ్డి గార్డెన్లో జరగగా వివాహానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి నూతన వధూవరులను



ఆశీర్వదించి, ఆడబిడ్డ పెళ్లి కానుకగా 10 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్, మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలి ధర్మకర్త కందుల శ్రీను, సిరికొండ జహంగీర్, అంబడి నరసింహా, చేవ్వ బిక్షపతి, కొమ్ము రాజు, సిరికొండ నరసింహ తదితరులు పాల్గొన్నారు.






## షావోలిన్ షాటో్ కార్ స్పోర్ట్స్ కరాటే ఇండియా వారి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్

**నల్లగొండ జిల్లా, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** షావలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా వారి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ది మాస్టర్ మైండ్స్ హై స్కూల్ వైస్ ప్రిన్సిపల్ క్రిస్టఫర్ చేతుల మీదుగా సమ్మర్ క్యాంప్ బ్రోచర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో నిర్వహించే ఈ సమ్మర్ క్యాంప్ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్రోచర్ ఆవిష్కరణలో స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.
శిక్షణ తరగతులు : కరాటే, కిక్ బాక్సింగ్, నాన్ చాక్, జూడో స్థలం %డ% సమయం : ది మాస్టర్ మైండ్స్ హై స్కూల్, దేవరకొండ రోడ్, నల్గొండ.ప్రతిరోజు ఉదయం 6:30 గంటల నుండి 7:30 గంటల వరకు నిర్వహించబడును .
**ప్రారంభ తేది:**ఏప్రిల్ 24 2025 నుండి మే 31 2025 వరకు కొనసాగుతుంది.సమ్మర్ క్యాంప్ నిర్వాహకులు - నాంపల్లి కనకారావు బ్లాక్ బెల్ట్ 7th డాన్.
సంప్రదించవలసిన సెల్ నెంబర్ : 98495 28349 , 80966 27608.
ఈ సమ్మర్ క్యాంప్ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో షేక్స్పియర్ జన్మదిన వేడుకలు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 23(వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ), నల్గొండ లో ఆంగ్ల భాష విభాగం ఆధ్వర్యంలో విలియం షేక్స్పియర్ జన్మదినం 23 ఏప్రిల్ సందర్భంగా ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవము ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ ఎం . వి.గోనా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి షేక్స్పియర్ ఆంగ్ల



సాహిత్యానికి చేసిన సేవలు గురించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల (వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్ ) లో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే శ్రీనివాసరాజు మాట్లాడుతూ షేక్స్పియర్ రూపొందించిన పాత్రలు ఈనాటికి సమాజంలో కొత్తదనంగానే కనిపిస్తున్నాయి, అని అన్నారు. అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంగ్ల భాషతో తనకు ఉన్న మక్కువ గురించి చెబుతూ విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆంగ్ల భాష విభాగధిపతి ఇ.రాంరెడ్డి , ఆంగ్ల భాషా ఉపన్యాసకులు వై. చైతన్య సుధ ఎం .శంకర్, డా మట్టయ్య యాదవ్ , డా .కె. మల్లికార్జున్ కె.స్వప్న పాల్గొని షేక్స్పియర్ రచనల్లో ఉన్న గొప్పతనం గురించి చర్చించడం జరిగింది ..ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథపాలకులు డాక్టర్ఎస్.రాజారామ్ పాల్గొని షేక్స్పియర్ నాటకాల గురించి విద్యార్థినులకు వివరించడం జరిగింది.

## మీరు యుద్ధాన్ని కోరుకుంటే ఇండియన్ ఆర్మీతో తలపడండి

### BJYM మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్..



**నాంపల్లి ఏప్రిల్ 23 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** నాంపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా యువమోర్చ నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ మాట్లాడుతు భారతదేశంలో ప్రజలందరూ భిన్నత్వంలో ఏకత్వం లాగా బ్రతుకుతుంటే పాకిస్తాన్ కి అమ్ముడుపోయిన కొంతమంది దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టె కుట్ర పండుతున్నారు. జమ్మూకాశ్మీర్ పర్యటన కోసం వచ్చిన టూరిస్ట్ లను విచక్షణ రహితంగాటెర్రరిస్ట్ లు 27 మందిని కాల్చి చంపడం చాలా బాధాకరం అని అన్నారు. మీరు చేస్తున్నా ప్రతి కుట్రను ఎదురుకోవడానికి భారత ఆర్మీ సిద్ధంగా వుంది అని మీ తాటాకు చప్పుళ్ళకి ఎవరు భయపడరు అని అన్నారు.ఈ విషయంలో యావత్ దేశ ప్రజలంతా సైన్యానికి మద్దతుగా నిలబడలని కోరారు

## పోప్ జాన్ పాల్ ఫ్రాన్సిస్ మృతి బాధాకరం

### సెంటినరీ సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ప్రెసిడెంట్ టీఎస్ క్రిస్టోఫర్

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** పోప్ జాన్ పాల్ ఫ్రాన్సిస్ మృతి బాధాకరమని, సెంటినరీ సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ప్రెసిడెంట్ టీఎస్ క్రిస్టోఫర్ అన్నారు. పోప్ మరణంతో ప్రపంచమంతా ఒక మంచి దైవ జనున్ని కోల్పోయిందన్నారు.



నల్గొండ పట్టణం పెద్ద గడియారం చౌరస్తాలోని సెంటినరీ సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పోప్ జాన్ పాల్ ఫ్రాన్సిస్ చిత్రపటానికి ప్రెసిడెంట్ టీఎస్ క్రిస్టఫర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సెంటినరీ సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్ మాట్లాడుతూ.. ఆయన సాధారణ జీవితం గడిపారని,అమెరికా నుండి పోప్ గా ఎంపికైన తొలి వ్యక్తి పోప్ జాన్ పాల్ ఫ్రాన్సిస్ అని తెలిపారు.ఏసుక్రీస్తు దైవత్వాన్ని ప్రపంచానికి గొప్పగా చాటిచెప్పిన మహనీయుడు పోప్ జాన్ పాల్ ఫ్రాన్సిస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ పొలిటికల్ సెక్రటరీ పసల శౌరయ్య, రేకల భద్రాద్రి , పి. జె. జేమ్స్, బ్రదర్ బి.జాకోబ్, పాస్టర్ బంక ప్రవీణ్ కుమార్, జయప్రకాష్, పాస్టర్ ప్రదీప్ సామ్యూల్, ఆనందప్రసాద్, లూర్దు రాజు, బెంజమిన్, నతానియల్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

### వృత్తి అనుబంధ కార్మికులకు జియో టాగ్ నెంబర్ ఇచ్చి త్రిఫ్ట్ ఫండ్ పథకం వర్తింపజేయాలి

### - గంజి మురళీధర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో చేనేత వృత్తి కార్మికులకు అందరికీ జియో టాగ్ నెంబర్ ఇచ్చి మరియు అనుబంధ కార్మికులందరికీ ఇద్దరికి జియో టాక్ నెంబర్ ఇచ్చి త్రిఫ్ట్ ఫండ్ పథకం వర్తింపజేయాలని, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని దానితో కార్మికులు ఉపాధి కోల్పోయి చేసిన కష్టానికి తగిన ఆదాయం లభించక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కొందరు వలస బాట పడితే మరికొందరు ఆత్మహత్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత ముడి సరుకులు రంగులు, రసాయనాలు, నూలు, పట్టు ధరలు పెరగడంతో చేనేత కార్మికుడికి ఉపాధి కరువైందని అన్నారు. సహకార సంఘాల ద్వారా తయారుచేసిన బట్టలు మార్కెట్ సౌకర్యం లేక గుట్టలుగా



పేరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకుపోయిన బట్టల నిల్వలు కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నూలు సబ్సిడీ పథకం నగదు బదిలీ ద్వారా కార్మికుడికి, అనుబంధ కార్మికులకు నెలకు 3000 రూపాయలు వారి బ్యాంకు అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించి టెస్కోకు పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి సహకార సంఘాలను బలోపేతం చేయాలని అన్నారు. చేనేత కార్మికులకు పెట్టుబడి సాయం కింద రాయితి తో కూడిన కొత్త రుణాలు ఐదు లక్షలు ఇవ్వాలని, చేనేత కార్మికులకు ఉపాధి కల్పన కోసం ప్రభుత్వ రంగ సంస్థలకు ఏకరూప దుస్తులు ఆర్డర్స్ ఇవ్వాలని కోరారు. చేనేత కార్మికులకు ఆరోగ్య భీమా పథకం వర్తింపజేయాలని, హౌస్ కం వర్క్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. చేనేత పరిశ్రమ కార్మికుల ఉపాధి సంక్షేమం కోసం చేనేత అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి దానికి ప్రత్యేకంగా రెండు వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో నిధులు కేటాయించి వివిధ రకాల సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. సోమవారం చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్య ర్ ను తమ సంఘం ఆధ్వర్యంలో కలిసిన సందర్భంలో చేనేత కార్మికుడితోపాటు వృత్తి అనుబంధ కార్మికులందరికీ జియో టాగ్ అమలు చేస్తామని, రుణమాఫీ వెంటనే అమలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. కమిషనర్ హామీ అమలు కోసం వెంటనే కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్ ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీరంగం సహాయ కార్యదర్శి వనం రాములు, వాలుగొండ మధు ,ఏలే శ్రీనివాస్, గద్దం దశరథ, దయానంద్, ఏలే వెంకటేశం రావిరాల వెంకటేశం, సూరపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచంలా పనిచేస్తుంది

### - నగరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచంలా పనిచేస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు.

భూభారతి చట్టం- 2025 పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా, బుధవారం నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కట్టంగూరు మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఎలాంటి అన్యాయాలకు, అవకతవకులకు తావు లేకుండా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఇది వరకు ఉన్న ధరణి పోర్టల్ లో అధికారులకు నామమాత్రపు అధికారాలు ఉండేవని, దీనివల్ల అటు రైతులు, ఇటు అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అలాంటి పద్ధతిని పూర్తిగా పునరుద్ధరించి భూ భారతి ద్వారా పూర్తిస్థాయిలో హక్కులు కల్పించే అవకాశాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు .పలు రాష్ట్రాల ఆర్ ఓ ఆర్ చట్టాలను అధ్యయనం చేసిన తర్వాత కొన్ని నెలల పాటు అందరితో సమాలోచనలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ధరణి కొద్ది మంది వ్యక్తుల చేతుల్లోనే ఉండేదని, అలా కాకుండా తప్పులు లేని సమగ్ర చట్టం తేవాలని ప్రభుత్వం సంకల్పించి చెప్పిన మాట ప్రకారం భూ భారతి చట్టం తెచ్చిందన్నారు. భూ భారతి చట్టంలో రైతుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా, ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ను ప్రభుత్వం ఇస్తుందని, దీనివల్ల భూముల వివరాలన్నీ తెలుస్తాయన్నారు. అంతే కాక, భవిష్యత్తులో రైతుకుండే భూముల హద్దులతో సహా, మ్యాపింగ్ చేసి ఆన్లైన్లో ఉంచడం జరుగుతుం




దన్నారు. రైతుల భూముల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారులను గ్రామాలకు పంపించి పరిష్కరించు నున్నదని ఆయన వెల్లడించారు. ప్రభుత్వమే లైసెన్స్ సర్వేయర్లను ఏర్పాటు చేసి భూములను సర్వే చేయించనుందని,భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రజాప్రతినిధులు అధికారులకు సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భూములకు సంబంధించి ఏమైనా తప్పులు ఉన్నట్లయితే సవరించే బాధ్యత రెవెన్యూ శాఖదని, గతంలో ధరణిలో మాదిరి కాకుండా భూ భారతి చట్టంలో ఎవరైనా తప్పు చేస్తే ఉద్యోగం నుండి తొలగించే అధికారం ఉందని తెలిపారు .గతంలో ప్రభుత్వానికి దక్కాల్సిన భూములను కొద్ది మంది చేతుల్లో ఉంచుకున్న అంశంపై ఆమె మాట్లాడుతూ వాటన్నింటినీ సవరించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు .ధరణిలో సివిల్ కోర్టుకు తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ అవసరం లేదని ,తహసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఆన్ సైన్డ్ ఖాతాలు, రికార్డుల నిర్వహణ భూ భారతిలో ఉందని తెలిపారు. ధరణిలో స్వీకరించిన దరఖాస్తులన్నింటినీ భూ భారతిలో పరిష్కరిస్తామని, జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ పూర్తిస్థాయిలో అమలులోకి రానుందని తెలిపారు.

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్గొండ ఆర్ డి ఓ వై .అశోక్ రెడ్డి, తహసిల్దార్ ప్రసాద్ లు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.

కాగా రైతులు శంకర్ రెడ్డి ,ధన నాయక్ ,నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

అనంతరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ను శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కట్టంగూరు మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఎంపీడీవో, తదితరులు హాజరయ్యారు.

## పర్యాటకులపై దాడులు చేసిన ఉగ్రవాదులను వెంటనే కాల్చి చంపాలి

- **ఉగ్రవాద దాడికి కేంద్ర ప్రభుత్వం భాధ్యత వహించాలి.**
- **ఉగ్రదాడిలో మరణించిన,గాయపడిన పౌరులకు నష్ట పరిహారంతో పాటు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.**
- **పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి**



**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** జమ్ము కాశ్మీర్ లోని పహాల్గం లో నిన్న సైన్యం దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు, విచక్షణారహితంగా పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసి 28 మంది పర్యాటకులను,పాకిస్తాన్ ప్రేరేపిత లస్కరే తోయిబా ఉగ్రవాదులు, అత్యంత క్రూరంగా దుర్మార్గంగా అంతమొందించినారని, ఉగ్రవాదులను కూడా భారత సైనికులు కాల్చి చంపి, భారత పౌరులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకొని ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలిగించాలని, సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన ఈ రోజు గరిడేపల్లి మండల కేంద్రం లో మాట్లాడుతూ.. ఈ ఉగ్ర దాడికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన అన్నారు. పొరుగు దేశం నుండి మన దేశంలోకి వచ్చి మన దేశ పౌరులను చంపుతుంటే, ఇది కేంద్ర ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనం అని ఆయన అన్నారు. దండకారణ్యం లో ప్రజల తరుపున పోరాటం చేస్తున్న మన దేశ పౌరులైన నక్సల్స్ ను చర్చలకు వస్తామన్నా వినకుండా అతి కిరాతకంగా ఎదురు కాల్పుల పేరుతో చంపుతూ, అడవులలోని ముడి సంపాదనంతా పెట్టుబడిదారులకు కట్టబెట్టే కుట్ర చేస్తున్న కేంద్ర పాలకులకు, ఉగ్రవాదుల దాడులను ముందుగానే పసిగట్టక పోవటం విచారకరమని ఆయన అన్నారు.
ఉగ్రదాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు, గాయపడిన పౌరులకు 25లక్షల నష్ట పరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని, చనిపోయిన కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రదాడికి కారణమైన పాక్ ప్రభుత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ఒంటరిని చేయాలని,వాణిజ్య, వ్యాపార, పర్యాటక రంగాలపై ఆంక్షలు విధించాలని ఆయన కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

## జిల్లా మంత్రి జోక్యం చేసుకొని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రోసిడింగ్ ఆర్డర్స్ ఇప్పించాలి : సిపిఎం

### కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేదల పట్ల నిర్లక్ష్యం విడనాడి, పేదలైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఆడర్స్ ఇప్పించడం కొరకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ తహసిల్దార్ కార్యాలయం ముందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు మూడవరోజు కొనసాగాయి.

ఈ సందర్భంగా ఎండి సలీం మాట్లాడుతూ..నల్లగొండ నియోజకవర్గంలో ఇప్పటికీ ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా గెలిచి నలగొండ నియోజకవర్గంలో పేద ప్రజల విషయంలో ఎక్కడ కూడా పేద ప్రజలకు గంటెడు జాగా ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా మంత్రి ఈ యొక్క నియోజకవర్గ కేంద్రంలో నిర్మించిన 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లాటరీ ద్వారా ఎంపికైన




లబ్ధిదారులకు వెంటనే పట్టాలు ఇవ్వడం కోసం అధికారులకు ఆదేశాలు ఇచ్చి తన నిజాయితీని నిరూపించుకోవాలని కోరారు.

గత మూడు రోజులుగా నల్లగొండ పట్టణంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను ఎంపిక చేసి, వారికి ఇండ్లను స్వాధీన పరచకుండా అటు అధికార పార్టీ నాయకులు, ఇటు అధికారులు పేదల పట్ల చాలా నిర్లక్ష్యంగా ఉన్నారనేది అర్థమవుతుందని అన్నారు. వెంటనే అధికారులు, కలెక్టర్, ఆర్డీవో ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే ప్రొసిడింగ్ ఇవ్వడం కొరకు ఎమ్మార్వో కి ఆదేశాలు ఇయ్యాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో 25వ తారీకు నాడు ఎమ్మార్వో కార్యాలయం ముట్టడించి, ప్రొసీడింగ్ ఇచ్చేవరకు మా పోరాటంకొనసాగు తుందని, అధికారులను హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి. దండంపెల్లి సత్తయ్య. డబుల్ బెడ్ రూమ్ పోరాట సాధన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్,సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు భూతం. అరుణకుమారి, గుండాల నరేష్. ఈరోజు దీక్షలో కూర్చున్న డబుల్ బెడ్ రూమ్ పోరాట కమిటీ సభ్యులు బి సరోజ, కోటమ్మ, నసీం బేగం, జానిబి, అలీ, షహనాజ్ బేగం, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## సన్నవడ్ల కొనుగోలు కేంద్రం పరిశీలించిన సిపిఐ(ఎం)నాంపల్లి మండల బృందం

**నాంపల్లి, ఏప్రిల్ 23 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ఇప్పటివరకు సన్న వడ్లకు మ్యాచర్ వచ్చినా కూడా ఒక్క బస్తా కూడా కాంటకు వేయకపోవడం ఆందోళన కరమని ఆయన అన్నారు
నిర్వాహకుల్ని అడగగా పీఏ పల్లి మండలం శ్రీ చెన్నకేశవ సరస్వతి ఫార్బైల్డ్ రైస్ ఇండస్ట్రీస్ సంబంధించిన రైస్ మిల్ అలర్ట్ చేసినట్టు చెబుతున్నారు. రైస్ మిల్లర్స్ లారీ డ్రైవర్లతో ఓనర్లతో మాట్లాడుతూ ధాన్యాన్ని తీసుకురావద్దు అని చెబుతున్నారని అంటున్నారు. జిల్లా అధికార యంత్రాంగం రైస్ మిల్లర్లతో మాట్లాడి సమస్యని పరిష్కరించాలి అని అన్నారు 16 రోజులు కావస్తున్న ధాన్యం ఒక్క బస్తా కూడా ఎత్తకపోవడం రైతులు ఆందోళన చెందుతున్నారు అని మండిపడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటను తెచ్చి ఎర్రటి ఎండ లో ఉండటం ఇబ్బందిగా ఉందని మ్యాచింగ్ వచ్చిన తీసుకపోలేని స్థితి ఉందని ఆందోళన చెందుతున్నారు వర్షాలకు గాలి దుమారాలకు వచ్చే ప్రమాదం ఉంది అని ఆందోళన చెందుతున్నారు దొడ్డు వడ్లను తరలిస్తున్నారు తప్ప సన్నాలను ఎందుకు తరలించలేదని ఆయన అన్నారు బోనస్ ఇస్తున్నామన్న పేరు తో ప్రభుత్వం



నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇప్పటికైనా తక్షణమే కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది అధికారులు పర్యవేక్షణ చేసి మండల తాసిల్దార్ గారు తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని మండల అధికారులను కోరడం జరిగింది, ఎండలు తీవ్రంగా ఉందని ఉన్నందున టెంటు సౌకర్యం నీళ్లు మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాలి అని ఆయన అన్నారు రైతులు వట్టికోటి కొండయ్య. ఏకుల ముత్యాలు. జక్కల జంగమ్మ. నాయిని శేఖర్ రెడ్డి. బోడ్డు నరసింహ, నారపాక నరసింహ. బూడిద వెంకటయ్య. బుష్పాక నరసింహ. ఎదుళ్ళ పర్వతమ్మ తదితర రైతులు ఉన్నారు.

## పహాల్గంలో పర్యాటకులపై దాడులు చేసిన ఉగ్రముకలను హతం చేయాలి

**నాంపల్లి, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** జమ్ము కాశ్మీర్ లోని పహాల్గం లో నిన్న సైన్యం దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు, విచక్షణారహితంగా పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసి 28 మంది పర్యాటకులను, పాకిస్తాన్ ప్రేరేపిత లస్కరే తోయిబా ఉగ్రవాదులు, అత్యంత క్రూరంగా దుర్మార్గంగా



అంతమొందించినారని, ఉగ్రవాదులను కూడా భారత సైనికులు కాల్చి చంపి, భారత పౌరులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకొని ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలిగించాలని,కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పాకిస్తాన్ లో ఉన్న ఉగ్రముకల మీద సర్జికల్ స్ట్రైక్ చేసి ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేసి ఉగ్రవాదులను హతమరచాలి,మన దేశంలో ఉండి దేశ విద్రోహ శక్తులకు సహాయం చేస్తున్న దేశ ద్రోహులను ఏరిపారేయలి అని నాంపల్లి మండల మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి గారు అన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







## మసీదుగూడెంలో బడిబాట కార్యక్రమం

**చౌటుప్పల్, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని మసీదుగూడెం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అధ్యాపకులు బుధవారం గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి తల్లిదండ్రులు, విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఈ పాఠశాలలోని విద్యార్థులు చదువులో రాణిస్తున్నందున తల్లిదండ్రులు హర్షాన్ని వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే గ్రామంలోని విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుట కోసం ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను పంపుతున్న తల్లిదండ్రులను కలిసి తమ పాఠశాలలో బట్టి పట్టే విధానంలో కాకుండా, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడే విధంగా నాణ్యమైన విద్యతోపాటు ఉచితంగా మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, నోటి పుస్తకాలు, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందజేస్తామని తెలిపారు, గ్రామంలో ఉన్న విద్యార్థులందరినీ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల విశ్వరూపారెడ్డి, సహా ఉపాధ్యాయురాలు బి సుమతి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యా వాలంటీర్‌కు 30 వేల వేతనం అందజేసిన పారిజాత

**చౌటుప్పల్, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల ప్రైమరీ స్కూల్ లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యా వాలంటీర్ కు గౌరవ వేతనం కింద గ్రామ మాజీ ఎంపీటీసీ



తడక పారిజాత మోహన్ రూ. 30వేల సొంత నిధులు అందజేశారు. ఈ సంవత్సర కాలం పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామ విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యా వాలంటీర్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు తడక మోహన్, మాజీ ఉపసర్పంచ్ పాలమాకుల యాదయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యండి. జహంగీర్



**చౌటుప్పల్, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** కాశ్మీర్‌లోని పహల్గాంలో యాత్రి కులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యండి.జహంగీర్ తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ లో పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన యావత్ ప్రజల్ని కలచివేసిందని ఇది హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. మొత్తం ఘటనపై సమగ్రమైన విచారణ చేయడం ద్వారా వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలని అన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం ద్వారా కాశ్మీర్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు.కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఇలాంటి చర్యలు పునవృత్తం కాకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు.

## ఎంపిపిఎస్ ఆర్ కె పురం పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

**సికింద్రాబాద్,ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** ఎంపిపిఎస్ ఆర్ కె పురం పాఠశాలలోని బుధవారం ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక స్కూల్ హెడ్ మాస్టర్ (హెచ్ఎం) కల్పన హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ... విద్యార్థులందరూ కూడా పై తరగతిలో బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే ఎవరు కూడా చదువు మధ్యలో ఆపివేయకూడదని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం 5వ తరగతి విద్యార్థులకు 4వ తరగతి విద్యార్థులు బహుమతులను అందచేస్తూ ఘనంగా వీడుకోలు పలికారు. విద్యార్థులు కమ్యూనిటీ లంచ్ లో భాగంగా వివిధ రకాల పోషకాలతో కూడిన వంటకాలను పంచుకున్నారు. నిరీక్షణ ఫౌండేషన్ వారు విద్యార్థులకు రాబోయే విద్యా సంవత్సరానికి ఉపయోగపడేలా నోటి పుస్తకాలను అందచేశారు. చివరిగా విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో ప్రోగ్రెస్ రిపోర్ట్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు సయ్యద్ రూహీ, టి. వర్షా తదితరులు పాల్గొన్నారు.











# పోస్టల్‌లో పొదుపు సురక్షితం

- **ఆకర్షణీయమైన వడ్డీతో అధిక రాబడి**
- **సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ ఎల్ వి మురళి కుమార్**



**సంగారెడ్డి, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** పుట్టిన పసిబిడ్డ నుండి వృద్ధుల వరకు తపాల శాఖలో మంచి పొదుపు పథకాలు ఉన్నాయని సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ ఎల్ వి మురళి కుమార్ తెలిపారు. పోస్టల్ లో ఉన్నటువంటి చిన్న మొత్తాల పొదుపు పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని ఆకర్షణీయమైన వడ్డీ తో లబ్ధి పొందాలని పేర్కొన్నారు. పోస్టల్‌లో వున్న పొదుపు పథకాలలో పొదుపు చేసిన ప్రతి పైసా సురక్షితమని చెప్పారు. ఇతర బ్యాంకులతో పోల్చుకుంటే పోస్టల్ లో అధిక వడ్డీ లభిస్తుందని అన్నారు.ఇండియా పోస్ట్ అందించే వివిధ రకాల పోస్టల్ చిన్న మొత్తాల సేవింగ్స్ స్కీమ్‌ల వివరాలను సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ ఎల్ వి మురళి కుమార్ వివరించారు..పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ అకౌంట్(ఎస్ బి) కనీసం 500 డిపాజిట్‌తో ఓపెన్ చేయవచ్చు. సంవత్సరానికి 4% వడ్డీ లభిస్తుంది. 10 సంవత్సరాల వయసు పైన ఉన్నవారు అకౌంట్ ఓపెన్ చేయవచ్చు.

2 రికరింగ్ డిపాజిట్ అకౌంట్ (ఆర్ డి): కనీసం ?100 నెలవారీ డిపాజిట్‌తో అకౌంట్ ఓపెన్ చేయవచ్చు. సంవత్సరానికి 6.7% వడ్డీని పొందండి.మైనర్ అకౌంట్ గార్డియన్ తో అకౌంట్ తీసుకోవచ్చు.ఎన్ని ఖాతాలైన ప్రారంభించవచ్చు

3.పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ అకౌంట్ (టి డి): కనీసం 1,000 డిపాజిట్‌తో అకౌంట్ ఓపెన్ చేయవచ్చు.1 సంవత్సరం, 2 సంవత్సరాలు,3 సంవత్సరాలు, 5 సంవత్సరాలు కాల పరిమితిలో టి డి అకౌంట్ ఓపెన్ చేయవచ్చు. ఒక సంవత్సరం కు 6.9 వడ్డీ, రెండు సంవత్సరాలకు 7.0 వడ్డీ, మూడు సంవత్సరాలకు 7.1 వడ్డీ, ఐదు సంవత్సరాలకు 7.5 వడ్డీ లభిస్తుంది. ఎన్ని ఖాతాలైనా ప్రారంభించవచ్చు.

4.పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ పథకం (ఏం ఐ ఎస్): కనీసం ?1,000 డిపాజిట్‌తో అకౌంట్ ఓపెన్ చేయవచ్చు. సంవత్సరానికి 7.4% వడ్డీని పొందండి. గరిష్ట డిపాజిట్ పరిమితి సింగిల్ ఖాతాలకు 9 లక్షలు మరియు ఉమ్మడి ఖాతాలకు 15 లక్షలు పెట్టు బడితో అకౌంట్ తీసుకోవచ్చు.ప్రతి నెల వడ్డీ పొందవచ్చు. 5. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్ సి ఎస్ ఎస్): కనీసం 1,000 డిపాజిట్‌తో అకౌంట్ ఓపెన్ చేయవచ్చు. సంవత్సరానికి 8.2% వడ్డీని పొందండి. గరిష్ట డిపాజిట్ పరిమితి ?30 లక్షలు, 60 ఏళ్లు పైబడిన వ్యక్తులకు అనువైనదని తెలిపారు.

6.పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పి పి ఎఫ్): కనీసం 500 డిపాజిట్ అకౌంట్ ఓపెన్ చేయవచ్చు. మరియు ఒక సంవత్సరం లో గరిష్ట డిపాజిట్ పరిమితి 1.5 లక్షల వరకు పొదుపు చేయవచ్చు. సంవత్సరానికి 7.1% వడ్డీని పొందండి. ఇది 15 సంవత్సరంల కాల పరిమితి గల అకౌంట్.

7.సుకన్య సమృద్ధి అకౌంట్ (ఎస్ ఎస్ ఏ): 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన పథకం ఇది. ఇందులో ?250 కనీస డిపాజిట్‌తో అకౌంట్ ప్రారంభించవచ్చు .సంవత్సరానికి 8.2% వడ్డీని పొందండి.మరియు ఒక సంవత్సరం లో గరిష్ట డిపాజిట్ పరిమితి ?1.5 లక్షల వరకు పొదుపు చేయవచ్చు8.నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు (ఎన్ ఎస్ సి): కనీసం ?1,000 పెట్టుబడితో అకౌంట్ తీసుకోవచ్చు. సంవత్సరానికి 7.7% వడ్డీని పొందండి.9.కిసాన్ వికాస్ పత్ర (కె వి పి): కనీసం ?1,000 పెట్టుబడితో అకౌంట్ ప్రారంభించవచ్చు.సంవత్సరానికి 7.5% వడ్డీని పొందండి. తొమ్మిది సంవత్సరంల ఏడు నెలలు (115 నెలల్లో) డబ్బు రెట్టింపు అవుతుందని తెలిపారు. కీలకప్రయోజనాలు ప్రభుత్వ మద్దతుగల భద్రత-పూర్తిగా సురక్షితం.బ్యాంకు పొదుపు ఖాతాలతో పోలిస్తే అధిక వడ్డీ రేట్లు. సెక్షన్ 80%జ% కింద పన్ను మినహాయింపులు.సౌకర్యవంతమైన కాలపరిమితి ఎంపికలు.సాధారణ ఆదాయ ఎంపికలు- తక్కువ-రిస్క్ పెట్టుబడి- సులభతరమైన సేవలు.అర్హత మరియు దరఖాస్తు ఎలా అంటే ఏ భారతీయ పౌరుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు,

కనీస మరియు గరిష్ట డిపాజిట్ పరిమితులు పథకం ప్రకారం మారుతూ ఉంటాయి. పోస్టాఫీసులలో ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో తెరవవచ్చు. అవసరమైన పత్రాలలో ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, చిరునామా రుజువు మరియు పాస్‌పోర్ట్-సైజు ఫోటో సమర్పించాలి.

**పోస్టల్‌లో బీమా పథకాలు:-**

తపాల శాఖలో పొదుపు పథకాలతో పాటు బీమా పథకాలు కూడా ఉన్నాయని పోస్టల్ ఎస్పీ ఎల్ వి మురళి కుమార్ తెలిపారు. ఇతర ఇన్సూరెన్స్ కంపెనీ సంస్థలతో పోలిస్తే పోస్టల్ లో వున్నటు వంటితపాలా జీవిత బీమా (పి ఎల్ ఐ), గ్రామీణ తపాల జీవిత బీమా (ఆర్ పి ఎల్ ఐ) బీమా పథకాలలో తక్కువ ప్రీమియం తో ఎక్కువ బోనస్ లభిస్తుందని పేర్కొన్నారు. 19 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వయసు గల వారు అర్హులని చెప్పారు. ఇలాంటి పొదుపు మరియు బీమా పథకాలను అర్హులైన వారందరూసద్వినియోగపరుచు కోవాలని పోస్టల్ ఎస్పీ కోరారు. ఇంకా పూర్తి వివరాలకోసం దగ్గర్లో గల పోస్ట్ ఆఫీస్ ను సంప్రదించాలని సూచించారు. ఇదిలావుండగా ఎంపిక చేయబడిన పోస్ట్ ఆఫీస్ ల ద్వారా ఆధార్ సేవలు, రైల్వే టికెట్ బుకింగ్ సేవలు కూడా అందించుచున్నామని వివరించారు. అలాగే ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా కేవలం 200 రూపాయలతో ఐపిపిబి అకౌంట్ ఓపెన్ చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఈ అకౌంట్ సహాయంతో యాప్ ద్వారా మెరుగైన అన్ని రకాలైన ఆన్లైన్ సేవలను జరుపుకోవచ్చని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమైన తపాలా శాఖ లో ఉన్నటువంటి పోస్టల్ పథకాల పట్ల ప్రజలకు మరింత అవగాహన కల్పించి మెరుగైన సేవలు అందించడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామని సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పి ఎల్.వి మురళి కుమార్ తెలిపారు.





# ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన, పాకిస్తాన్ జెండా దహనం

**చౌటుప్పల్, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** కాశ్మీర్‌లోని పహల్గాంలో ప్రత్యేకంగా హిందు పర్యాటకులపై ఉగ్ర వాదుల దాడిని ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్, మండల కమిటీల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తులతో ప్రదర్శన చేసి నిరసన తెలిపారు.

పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆ దేశ జెండాను దహనం చేశారు.పాకిస్తాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలిచిన ఏ ఒక్కరిని, ఏ ఒక్క దేశాన్ని వదిలిపెట్టొద్దన్నారు.

ఈ దేశంలో ఉన్న పాకిస్తాన్ ప్రేమికులు ఈ దేశాన్ని వదిలి వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దూడల బిక్షం గౌడ్, రమణగోని శంకర్, కడారి కల్పన, కైరంకొండ అశోక్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, బాతరాజు సత్యం, ఊడుగు యాదయ్య, వెంకటేశం, ఆలే చిరంజీవి, ఉబ్బు బుచ్చయ్య, తడక సురేఖ, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య, షాగ చంద్రశేఖర్ రెడ్డి, దిండు భాస్కర్, ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి, కాసుల వెంకటేశం, ఉష్కాగుల నాగరాజు పర్నె శ్రీనివాస్ రెడ్డి, పోలోజు భాస్కరాచారి, కడవేరి పాండు, ఇటుకల దామోదర్ రెడ్డి, గట్టు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

### జహంగీర్ ఫౌండేషన్ చైర్మన్ మన్నే మహేష్ ఆధ్వర్యంలో

# వేదిక నిర్మాణానికి శంకుస్థాపన

**తుర్కపల్లి, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో ఉన్నత పాఠశాలలో మన్నె జహంగీర్ ఫౌండేషన్ చైర్మన్ మన్నే మహేష్ ఆధ్వర్యంలో వేదిక నిర్మాణ శంకుస్థాపన చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి మరియు వీరారెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ తుర్కపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి వీరారెడ్డిపల్లి గ్రామం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు సత్యం, ఉపాధ్యాయ బృందం, తుర్కపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు రామగోని



వెంకటేష్ గౌడ్ తుర్కపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లేపు రమేష్, వీరారెడ్డి పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రాల కనకరాజు, వీరారెడ్డి పల్లి మాజీ ఉపసర్పంచ్ గోపి మనోహర్ రెడ్డి, అగ్రికల్చర్ AEO తిరుమలరావు,తుర్కపల్లి మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బైరపాక పరుశురాం, SMC చైర్మన్ మంద నాగమణి, PACS డైరెక్టర్ చెక్కల మల్లేశం, జక్కుల వెంకటేష్, బిట్ల లక్ష్మీనరసింహారెడ్డి , గోపి రామ్ రెడ్డి,కానుగంటి భాస్కర్ యాదవ్, కొంతం రమేష్, యాసబోయిన క్రాంతి కుమార్, తాటికొండ



నరసింహులు, బరిగే మహేందర్, బరిగే కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

### భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభ పోస్టర్ గోడకు

# అతికించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** భారత రాష్ట్ర సమితి పార్టీ పిలుపు మేరకు మరియు మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు రజతోత్సవ పోస్టర్ ను పార్టీ నేతలతో కలిసి కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ బుధవారం మధురానగర్ విధులలో పోస్టర్ ను గోడకు అతికించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా పార్టీ 25వ వసంతంలో అడుగెడుతున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఏల్కతుర్తి లో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయడం కొరకు ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు సామాన్య ప్రజలు మేము వెళు న్నప్పుడు వారే వచ్చి సభకు తరలిరావడానికి సిద్ధంగా ఉన్నామని కేసీఆర్ ప్రసంగం కోసం ఎదురుచూస్తున్నారని తెలపటం మాకు సంతోషాన్ని కలిగిస్తుంది అని అన్నారు ఈ నెల 27వ తేదీన జరిగే రజతోత్సవ సభకు మా డివిజన్ నుండి వేలాదిగా తరలివెళ్తున్నాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ రాజా సుందర్,జయ శ్రీ, అనిత,లక్ష్మి,సుజాత, సరోజినీ,భాగ్య తదితరులు పాల్గొన్నారు



వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడులకు తీవ్ర వ్యతిరేకత, బాబుల్ రెడ్డీలో భారీ నిరసన

**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య):** జమ్మూ కాశ్మీర్‌లోని పులమ ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులకు నిరసనగా, బాబుల్ రెడ్డి నగర్‌లో స్థానికులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వీధి వీధిగా సాగిన ఈ ర్యాలీలో ప్రజలు దేశ భద్రతా బలగాలకు మద్దతుగా నినాదాలు చేశారు. దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ, ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు , మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి దేశ హృదయాన్ని కలిచివేసింది. నిర్ఘాతంగా ప్రాణాలు కోల్పోయిన సైనికుల త్యాగాన్ని దేశం మరచిపోదు. దేశ భద్రత కోసం వీరు చేసిన త్యాగం వెలకట్టలేనిది. మేము ప్రతి ఒక్కరిని దేశ భద్రతా బలగాలకు మద్దతుగా నిలవాలని కోరుతున్నాం. యువత దేశభక్తి పట్ల చైతన్యంతో ముందుకు రావాలి. ఈ ర్యాలీ ద్వారా మనం దేశానికి, సైనికులకు మద్దతుగా ఉన్నామన్న సంకేతాన్ని పంపించాం, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ గుప్తా, ఉప్పల్ శీను, సందీప్, మల్లేష్, కాళిదాస్, సునీల్, కిషోర్, రాయుడు, జగన్, సురేష్, దినేష్, గోపాల్ నాయక్, కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- కాంగ్రెస్ నేత కోట పవన్ డిమాండ్**



**మైలర్‌దేవ్‌పల్లి 23 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన అమానుష ఉగ్రవాద దాడిని మైలర్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ నేత కోట ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం గుండెను కలిచివేస్తున్నదని ఆయన అన్నారు. ఉగ్రవాద చర్యలు దేశ సమైక్యతను, భద్రతను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్నాయని, ఇది తీవ్రంగా ఆందోళన కలిగించే విషయం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వానికి విరుద్ధమైన ఇటువంటి దాడులు ఖండనీయమైనవే. కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా స్పందించి ఉగ్రవాద మూలాలను నిర్మూలించే చర్యలు తీసుకోవాలి. అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోకుండా, వారి కుటుంబాలకు న్యాయం జరగాలని, దేశ ప్రజల భద్రతకు ప్రధానం ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము. అంతేగాక, తక్షణ భద్రతా చర్యలు తీసుకుని ప్రజల్లో భరోసా కలిగించే విధంగా ప్రభుత్వం స్పందించాలని కోట పవన్ కుమార్ కోరారు.

## బాధితుల కుటుంబాలకు మా సంపూర్ణ ప్రగాఢ సానుభూతిని తెలిపిన వీడేం రమేష్




**మైలర్ దేవ్ పల్లి 23 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని మైలర్ దేవ్ పల్లి డివిజన్ మార్కండేయ అసోసియేషన్ అధ్యక్షులు విడెం రమేష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి మన దేశం మరియు ప్రజలపై జరిగిన ఘోరమైన దాడి. ఇలాంటి దాడులు మన సమాజంలో భయాన్ని మరియు అస్థిరతను పుట్టిస్తాయి. పౌరుల భద్రత, దేశభక్తి మరియు సమాజంలో శాంతి నెలకొల్పడమే మన ప్రధాన లక్ష్యం. ఈ దాడి తీవ్రంగా ఖండించదగినది మరియు మేము దీనికి నిష్కలంకంగా వ్యతిరేకిస్తున్నాం. బాధితుల కుటుంబాలకు మా సంపూర్ణ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రవన్న...

**నాంపల్లి,ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** నాంపల్లి మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి ఈ రోజు నాంపల్లి మండలంలోని చిట్టెంపహాడ్





గ్రామానికి చెందిన ఉగ్గపల్లి వెంకటయ్య అండాలు గారి కుమారుడు నరేష్ – అశ్వినీ ల వివాహానికి మరియు శర్భ పురం గ్రామానికి చెందిన పగిల యాదమ్మ నరసింహల కుమార్తె అంజలి మహేష్‌ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..

## ఇంటర్ ఫలితాల్లో ఎస్ ఆర్ ప్రభంజనం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 22(వార్త వేదిక సూర్య):** .తెలంగాణ ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో నల్లగొండ ఎస్ఆర్ బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ కనబర్చారు. సెకండియర్ ఎంపీసీ విభాగంలో టి. సాత్వికకు 992, ఎస్. నేహా 992, ఎం. స్ఫూర్తి 992, ఆశ శ్రీ 991, సాయి శిరీష 990, ఆర్. పూజిత 990, ఎం. భావన 990 మార్కులు సాధించారు. అదే విధంగా సీనియర్ బైపీసి విభాగంలో నీఖత్ తబస్సుమ్ కు 989, బి. పూజిత కు 988 మార్కులు పొందారు.



జూనియర్ ఎంపీసి విభాగంలో పి. సాయి ప్రతాప్ 467, వై. జ్ఞానేశ్వర్ 466, కే. చందన 465, కే. రమ్య 465, జూనియర్ బైపిసి విభాగంలో ఎ. హారిక 433, ఎన్. సాయి కిరణ్ 432 మార్కులు సాధించి శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా నల్లగొండ బ్రాంచ్ జోనల్ ఇంచార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ అధ్యాపకుల బోధన, క్రమశిక్షణ వల్లే ఉత్తమ ఫలితాలు సాధ్యం అయ్యాయని తెలిపారు.

విద్యార్థులను ఎస్ ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, సీఈఓ సురేందర్ రెడ్డి, నల్లగొండ ప్రిన్సిపాళ్లు సతీష్ రెడ్డి, కమలాకర్, శ్రీనివాస్ రావు, ఏ ఓ సరితా రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.



## సేవకుడే నాయకుడైన కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

**ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు**

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 23(వార్త వేదిక సూర్య)** మహేశ్వరం నియోజకవర్గం, RK పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేటి రాజకీయాలల్లో మేలిమి బంగారం, సేవకుడే నాయకుడైన, మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి (KLR) జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన RK పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఘనంగా కేక్ కటింగ్ చేశారు.

ఈ కార్యక్రమంలో AK రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూధన్ రావు, శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయం ఛైర్మెన్ కుంచారపు సురేంద్ర కుమార్ (సురేష్), శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ఛైర్మెన్ తలాటి రమేష్ నేత, మహేశ్వరం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ననావాల జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, బొడ్డుపల్లి మహేందర్, పెద్దవూర సైదులు, లింగ స్వామి గౌడ్, పగడాల శ్రీశైలం, సుజాత, మహ్మద్, మామిడి రామకృష్ణ గౌడ్, రేణుక, విప్లవ్, శశి యాదవ్, రఫీ, ప్రేమ్ నాయక్, సంతోష్, మాధవి, స్వరూప, శ్రీనాథ్, రాజు, కవిత, సంతోష, నాను నాయక్, భాగ్య, ప్రశాంత్, నగేష్, రాము కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వయోవృద్ధుడిని కుటుంబ సభ్యులకు అప్పగించిన అధికారులు

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** పోకబత్తిని జోజి 85 సంవత్సరాల వయో వృద్ధుడు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన వారు, మతిస్థిమితం సరిగా లేక గరుడాద్రి కాలనీలో గత రాత్రి నుండి తిరుగుతూ కనిపించడంతో గుర్తించిన సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్ వయోవృద్ధుడు తప్పి పోయిన సమాచారాన్ని మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల శాఖకు టోల్ ఫ్రీ నెంబర్ 14567కి సమాచారం అందించడంతో జిల్లా సంక్షేమ అధికారిని కే.వి.కృష్ణవేణి ఆదేశాల మేరకు ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి అక్కడి చేరుకొని వయోవృద్ధుడికి ఏం అవసరమో గుర్తించి, వైద్య సహాయం నిమిత్తం వైద్య



కళాశాలలో చేర్పించి, చికిత్స అందించారు. తదనంతరం వారి యొక్క కుటుంబ సభ్యుల వివరాలు తెలుపగా వారి కుటుంబ సభ్యులు ఇద్దరు కుమారులు, ప్రకాష్ అని మరియు హెూంగార్డుగా విధులు నిర్వర్తిస్తాడని తెలియజేయడంతో వారి కుటుంబ సభ్యులను జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయానికి పిలిపించి వయోవృద్ధుడిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ సునీల్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో ఆల్ఫా ఆల్ టైం రికార్డ్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23.( వార్తా వేదిక సూర్య):** ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో గత 33 సంవత్సరాలుగా నల్లగొండ జిల్లాలో తిరుగులేని విజయదుర్గ విమోగిస్తూ నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాలలో ఆల్ఫా కళాశాల అగ్రస్థానాన్ని ఆక్రమించుకొని జిల్లాలోనే నెంబర్ వన్ కళాశాలగా నిలిచింది అని కళాశాల ప్రిన్సిపాల్ భాదిని రవికుమార్ తెలిపారు. ఎంఈసి,హెచ్ఈసి, సిఈసి, ఎంపీసీ, బైపిసి గ్రూపులలో స్టేట్ ర్యాంకులు సాధించిన ఘనత ఆల్ఫాకే దక్కిందని తెలిపారు. ఎమ్ ఎల్ టి , ఎమ్ పి హెచ్ డబ్ల్యు ఓ, ఎల్ ఎం అండ్ డిటిసిఎస్ స్టేట్ ర్యాంకులు సాధించి రాష్ట్రంలోనే నిలిచిందన్నారు. కార్పొరేట్ కళాశాల చేత సైతం సాధ్యం కాని ఫలితాలను గ్రామీణ ప్రాంత విద్యార్థులతో సుసాధ్యం చేసి నిరూపించిన ఏకైక కళాశాల ఆల్ఫా జూనియర్ కళాశాల అన్నారు.. ఇంటర్మీడియట్ విద్యతోపాటు వివిధ పోటీ పరీక్షల్లో సైతం రాణించగలిగే విధంగా విద్యార్థులను సుశక్తులను చేసే సామర్థ్యం ఆల్ఫా విద్యాసంస్థలకే ఉందన్నారు. ఇంటర్నెట్ ఫలితాలలో అన్ని గ్రూపులలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఆధ్యాత్మిక బృందం అభినందించారు.

ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కుల గాను కే వైష్ణవి 995, వై శ్రీవల్లి 992, జైలు పోతుల శివ 986, ఎంపీసీ విభాగంలో ఏ అనూష 986 పి. నిచ్చల 968, హెచ్ ఈ సి విభాగంలో 1000 మార్కులకు గాను కె శ్రీహిత 978, బి ప్రణీత రెడ్డి 966 మార్కులు సాధించారు అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కుల గాను డి మమత 463, లక్ష్మీ అవంతిక 463 ,లహారిక 460 మార్కులు సాధించారు. ఒతో మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపృందం అభినందించారు ఈ అభినందన కార్యక్రమంలో అధ్యాపకులు ఎం లింగస్వామి ఎస్ యాదగిరి రాజు ఎం శాతవాహన చారి శివ నాగ ప్రసాద్ సిహెచ్ శ్రీరాములు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఎంజీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో ఉగ్రవాద సంస్థ దిష్టిబొమ్మ దహనం...

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 .(వార్త విధిగా సూర్య)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఆర్ట్స్ కళాశాల వద్ద ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షులు హనుమాన్ మాట్లాడుతూ... హిందూ పర్యాటకులే లక్ష్యంగా జమ్మూ కాశ్మీర్ లో లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు పిల్ల కాకి అయినటువంటి TRF ఉగ్రవాదులు ఆర్మీ యూనిఫామ్‌లో వచ్చి మతం అడుగుతు కాల్పులు జరిపి అతి కిరాతకంగా చంపేశారన్నారు. ప్రశాంతంగా మారిన కాశ్మీర్‌లో ఉగ్రవాదులు చొరబడి 27 మంది అమాయక హిందువుల ప్రాణాలు తీసారన్నారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఉగ్రవాదులను వదిలిపెట్టకుండ బహిరంగంగా ఉరితీసి ఉగ్రవాదాన్ని హత మార్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎల్లప్పుడూ సెక్యూలర్ అని చెప్పుకోబడే మేధావులు,రాజకీయ నాయకులు ఈ సంఘటన పైన ఎందుకు నోరు తెరువట్లేదని ప్రశ్నించారు. ఇకనైనా హిందవులు మేలుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో




యూనివర్సిటీస్ కో– కన్వీనర్ మౌనేశ్వర్ చారి,యూనివర్సిటీ ఉపాధ్యక్షులు సూర్య,విజయ్,యూనివర్సిటీ సంయుక్త కార్యదర్శి వెంకటేష్,విద్యార్థి నాయకులు దినేష్,జావేద్,మహేందర్, ప్రదీప్,లోకేష్,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ మహిళల హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26న నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియంలో సీనియర్ మహిళల హ్యాండ్ బాల్ జిల్లా జట్టు మరియు సీనియర్ పురుషుల సౌత్ జోన్ జట్టుకు ఎంపిక నిర్వహించబడునని, ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య తెలిపారు . హ్యాండ్ బాల్ ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికైన సీనియర్ మహిళా క్రీడాకారులు ఈనెల 28 నుండి 30 వరకు అదిలాబాద్ జిల్లాలో జరిగే 54వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళల హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారని మరియు జిల్లా నుండి సౌత్ జోన్ కి ఎంపికైన క్రీడాకారులు మే 9 నుండి 12 వరకు తమిళనాడు లో జరిగే సౌత్ జోన్ సీనియర్ పురుషుల హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారని వారు తెలిపారు. కావున క్రీడాకారులు ఈనెల 26న ఉదయం 9 గంటలకు మీ ఆధార్ కార్డులను వెంట తీసుకొని సకాలంలో గ్రౌండ్లో రిపోర్టు చేయగలరని వారు తెలిపారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నల్లగొండ నగర శాఖ ఆధ్వర్యంలోబి జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ స్థానిక ఎన్టీఆర్ చౌరస్త వద్ద ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా నగర సంయుక్త కార్యదర్శి సిలివేరు శివ మాట్లాడుతూ పర్యాటకులే లక్ష్యంగా జమ్మూ కాశ్మీర్ లో టెర్రరిస్టులు




ఆర్మీ యూనిఫామ్ లో వచ్చి మతం అడుగుతు కాల్పులు జరిపి అతి కిరాతకంగా చంపేశారు. ప్రశాంతంగా మారిన కాశ్మీర్ లో ఉగ్రవాదులు చొరబడి 27 మందికి పైగా హిందువుల ప్రాణాలు తీసారు మృతుల్లో హనీమూన్ కి వచ్చిన దంపతులు ఉన్నారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఉగ్రవాదులను వదిలిపెట్టకుండ ఉగ్రవాదాన్ని హత మార్చాలని డిమాండ్ చేశారు...అదేవిధంగా ఎల్లప్పుడూ సెక్యూలర్ అని చెప్పుకోబడే మేధావులు, రాజకీయ నాయకులు ఈ సంఘటన పైన ఎందుకు నోరు తెరువట్లేదని ప్రశ్నించారు. ఇక నైనా హిందవులు మేలుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకూరి శివ, సంపత్, విగ్నేష్, శంకర్,చందు, అరవింద్, కార్తీక్ పాల్గొన్నారు..

## కాశ్మీర్ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యం డి సలీమ్**

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య )** కాశ్మీర్ లోని పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని సిపిఎం నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీమ్ తీవ్రంగా ఖండించారు, మృతులకి నివాళులర్పిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ లో పర్యటించడానికి వెళ్లిన సందర్శకులని ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన హేయమైన చర్య అని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ



ఈ చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. మిల్ట్రీ దుస్తుల్లో ఉగ్రవాదులు వచ్చారని కథనాలు వెలువడుతున్నాయని, మొత్తం ఘటనపై సమగ్రమైన విచారణ చేయడం ద్వారా వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలని అన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం ద్వారా కాశ్మీర్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. కాశ్మీర్ ప్రజలంతా ఉగ్రవాదుల దాడులకు నిరసనగా బంద్ ప్రకటించి, పాటించడం మంచి పరిణామమని అన్నారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఆసరాగా చేసుకొని దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఉగ్రవాదుల చర్యలను ఖండించడంతోపాటు మృతుల కుటుంబాలకి అందరం అండగా నిలబడాలని యడి సలీమ్ విజ్ఞప్తి చేశారు.

## ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తూ చిట్యాల పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**చిట్యాల రూరల్,ఏప్రిల్ 23 (వార్తా వేదిక సూర్య):** మంగళవారం రోజు కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసన తెలుపుతూ,ఈరోజు చిట్యాల పట్టణ కేంద్రం లో బిజెపి పట్టణ శాఖ మండల శాఖ ఆధ్వర్యంలో తీవ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి అశ్రు నివాళులు అర్పిస్తూ, సముద్రమంత శోకంలో ఉన్న వారి కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ,




భువనగిరి రోడ్ నుండి కనక దుర్గ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టి అనంతరం ఉగ్రవాదులు దాడిలో మరణించిన వారికీ కోవత్తులు తో నివాళి అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్. జిల్లా నాయకులు చికిల మెట్ల అశోక్. బిజెపి రూరల్ అధ్యక్షుడు పీక వెంకన్న ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్. బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**